# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 20-03-2024 | సంపుటి: 17 | సంచిక: 10 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మహిళలను విచారించడంలో మార్గదర్శకాలు

**సుప్రీంలో కేసు ఉపసంహరించుకున్న కవిత**
**మా అమ్మను కలిసేందుకు అనుమతించండి**
**ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్**



న్యూఢిల్లీ,మార్చి19: ఈడీ కేసులో మహిళలను విచారించేందుకు మార్గదర్శకాలను జారీ చేయాలని, అంత వరకూ ఢిల్లీ లిక్కర్ మిగతా 2లో..

## ప్రజావాణికి తాత్కాలిక బ్రేక్

**ఎన్నికల ఫలితాల తరవాత తిరిగి ప్రారంభం**




హైదరాబాద్,మార్చి19: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత తీసుకున్న నిర్ణయాలలో ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మిగతా 2లో..

# రిజర్వాయర్లలో సరిపడా నీటినిల్వలు

## తాగునీటికి ఢోకా లేకుండా చర్యలు

### అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

### పకడ్బందీగా పది పరీక్షల నిర్వహణకు సూచనలు

హైదరాబాద్,మార్చి19: రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీరు ఉన్నందున ప్రస్తుత వేసవి కాలంలో తాగునీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయతీ రాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్, జీ.హెచ్.ఎం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డి తదితర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి తాగునీటి సరఫరాను నిర్విరామంగా కొనసాగించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ లోనూ సరిపడా నీటిని అందిస్తున్నామని, ఎవరైనా అదనపు వాటర్ ట్యాంకులు కోరితే వాటిని కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో ఏవిధమైన మిగతా స్టేట్ రౌండప్ లో





## జార్ఖండ్ గవర్నర్‌కు అదనంగా తెలంగాణ బాధ్యతలు

**గవర్నర్‌గా రాధాకృష్ణన్ నేడు బాధ్యతల స్వీకరణ**

హైదరాబాద్,మార్చి19: తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేయడంతో తెలంగాణకు కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ (సీపీ రాధాకృష్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కొత్త గా నియమితులైన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌కు రానున్నారు. రాత్రి 8.20 గంటలకు రాంచీలోని రాజ్ భవన్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 8.40కి మిగతా 2లో..

## తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

**కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ**

న్యూఢిల్లీ,మార్చి19: తెలంగాణ హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల నియామకం జరిగింది. మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్, కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమీ భట్టాచార్య మిగతా 2లో..



## 2026 నాటికి దేశంలో తొలి బుల్లెట్ రైలు

**కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి19: అహ్మదాబాద్-ముంబయి మధ్య 2026 నాటికి దేశంలోనే తొలి బుల్లెట్ రైలు సర్వీసును ప్రారంభిస్తామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. భారతదేశపు మొదటి బుల్లెట్ రైలు 2026లో సిద్ధంగా ఉంటుందని కేంద్ర మంత్రి మిగతా 2లో..

## మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్‌కు షాక్

**కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం రాజీనామా**

ముంబై,మార్చి19: బీఆర్ఎస్‌ను కష్టాలు వీడటం లేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. ఓ వైపు తెలంగాణలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు ఆ పార్టీని గుడ్‌బై చెబుతుంటే.. పక్క రాష్ట్రం మహారాష్ట్ర లోనూ బీఆర్ఎస్ నేతలు కారు దిగి వేరే పార్టీల్లో చేరుతున్నారు. లోక్‌సభ( మిగతా 2లో..

## ఢిల్లీ లిక్కర్ కేసులో ట్విస్ట్

**విచారణ చేస్తున్న జడ్జి ఆకస్మిక బదిలీ**

న్యూఢిల్లీ,మార్చి19: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుని విచారిస్తున్న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్‌పాల్ బదిలీ అయ్యారు. నాగ్‌పాల్ స్థానంలో న్యాయమూర్తి మిగతా 2లో..

## హిందూశక్తిని నాశనంచేసే కుట్ర

**ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోడీ**

**సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం**



సేలం,మార్చి19: శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతిపక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, మిగతా 2లో..

## శరద్ పవార్‌కు సుప్రీంలో ఊరట


**బూర ఊదుతున్న గుర్తుకు అనుమతి**

న్యూఢిల్లీ,మార్చి19: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు 'ఎన్‌సీపీ-ఎస్‌సీపీ' పేరుతో పాటు 'మనిషి ఊదుతున్న తుర్రా' చిహ్నాన్ని ఉపయోగించుకోవచ్చని.. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఆ చిహ్నాన్ని శరద్ పవార్ వర్గానికి చెందిన ఎన్నికల చిహ్నంగా రిజర్వ్ చేయాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ గుర్తును ఏ ఇతర పార్టీకి లేదా అభ్యర్థికి కేటాయించరాదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో.. ఎన్‌సీపీ వ్యవస్థాపకుడు మిగతా 2లో..

## మావోయిస్టులకు భారీదెబ్బ

**ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోల హతం**

ముంబయి,మార్చి19: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు-భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోలు చనిపోయారు. తెలంగాణ సరిహద్దు నుంచి మహారాష్ట్రలోనికి మిగతా 2లో..






# సంపాదకీయం

## ఎస్‌బిఐ దోబూచులాట ఎవరి కోసం?

గతంలో ఎన్నికల నిధుల సేకరణ అంతా గోప్యంగా జరిగేది. ఎవరు ఎంత ఎవరికి ఇస్తున్నారో తెలిసేది కాదు. ఇందులో వచ్చే సొమ్ము కొంత వ్యక్తుల జేబుల్లోకి వెళ్లేది. ఎన్నికల బాండ్లు వచ్చాక ఎవరు ఎవరెవరికి ఇస్తున్నారో తెలిసింది. ఇది బహిరంగ రహస్యం. దీంట్లో దాచాల్సిన అవసరం లేదు. ప్రతిదీ ప్రజలకు తెలియాల్సిందే. అలాంటప్పుడు ప్రభుత్వరంగ సంస్థగా ఉన్న అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాచాల్సింది కూడా ఏమీలేదు. బాండ్ల వివరాలను పదేపదే సుప్రీం ఆదేశించినా దాచిపెట్టడం ఎవరికోసం, ఎందుకోసం అన్నది తెలియాలి. ఇందులో అన్ని పార్టీల వారికి బాండ్లు ముట్టాయి. ఎవరు ఎంతెంత ఏ కంపెనీల నుంచి పొందారో కూడా తెలిసింది. అలాంటప్పుడు సుప్రీం ధర్మాసనం అడిగిన వివరాలను ఇంకా దాచిపెట్టాల్సిన అసవరం ఎస్‌బిఐకి లేదు. ఎందుకంటే సుప్రీం అడిగిన తరవాత అన్నీ ఇవ్వాల్సిందే. మళ్లీ మళ్లీ చీవాట్లు పెట్టించుకునే దాకా వ్యవహారం తేరాదు. ఇలా చేయడం వల్ల బ్యాంక్‌పై నమ్మకం పోతుంది. ఇంత గోప్యత పాటించే బ్యాంక్ వ్యవహారాలపై సామాన్యులకు నమ్మకం సన్నగిల్లుతుంది. ఏదయినా ఓపెన్ గా ఉండడం అవసరం. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన తరవాత కూడా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరువల్ల ఇంతకాలం ఉన్న విశ్వసనీయత చెడిపోయే ప్రమాదం ఉంది.దేశీయ బ్యాంకింగ్ రంగంలో అగ్రస్థానంలో ఉంటూ ప్రపంచ జాబితాల్లోనూ చోటు సాధించిన ఈ బ్యాంకు ఎన్నికల బాండ్ల విషయంలో ఇలా వరుసపెట్టి సర్వోన్నత న్యాయస్థానంతో చివాట్లు తినడం సరికాదు. నిజాయితీ, పారదర్శకతలకు పెద్దపీట వేయాల్సిన ఈ సంస్థ, తనకు తానుగానే తప్పటడుగులు వేస్తున్నదో, పాలకుల ఒత్తిడికి లొంగిపోతున్నదో తెలియాల్సి ఉంది. ఒకవేళ పాలకులు అడ్డుపడితే కూడా నిర్భయంగా చెప్పుకోవాలి. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారంగా చూడాలి. తాజాగా ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరుతో ఆ బ్యాంకుతో దశాబ్దాల అనుబంధం ఉన్న సామాన్యులకు మాత్రం ఎంతో అవమానంగా ఉంది. ఏ దాత ఏ పార్టీకి ఎంత ఇచ్చారన్న కీలక సమాచారాన్ని తెలియచెప్పే యూనిక్ బాండ్ కోడ్స్ సహా తన వద్ద ఉన్న సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి అందచేయాల్సిందేనంటూ బ్యాంకును పదేపదే సుప్రీంకోర్టు ఆదేశించినా...అసంపూర్తి సమాచారంతో సుప్రీం ధర్మాసనం ఆగ్రహానికి గురయ్యింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు గౌరవప్రదమైన భాషనే ఉపయోగిం చినప్పటికీ, బ్యాంకు కొంత సమాచారాన్ని దాస్తున్నదనీ, తాను ఎంపిక చేసినదానిని మాత్రమే అందిస్తున్న దని, కీలకమైన లింకులను దాచిపెడుతున్నదని సుప్రీం వ్యాఖ్యలను బట్టి తెలుసుకోవచ్చు. ఎన్నికల సంఘానికి అంతా ఇచ్చేశానని, వీసమెత్తు సమాచారాన్ని కూడా దాచలేదని మార్చి 21వ తేదీ సాయంత్రం ఐదుగంటలలోపు బ్యాంకు చైర్మన్ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసుకోవాల్సి ఉంది. కోర్టు ఏది అడిగితే అది అందించడానికి బ్యాంకు సంసిద్ధంగా ఉందని దాని తరఫు న్యాయవాది హరీష్ సాల్వే అంటున్నారు కానీ, ఫిబ్రవరి 15 ఆదేశాలను అమలు చేయాలన్న ఉద్దేశం బ్యాంకుకు ఏ మాత్రం ఇష్టంలేదని ఆదిలోనే తేలిపోయింది.గత నాలుగేళ్ళలో అమ్మినబాండ్లు, వాటిని కొన్నవారి వివరాలు ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలని కోర్టు ఆదేశిస్తే, ఈ తీర్పు వెలువడిన మూడువారాలకు మళ్ళీ కోర్టుముందుకు వచ్చి, జూన్ 30వరకూ గడువు పెంచాలని ఎస్‌బీఐ విన్నవించుకోవడంలో అర్థం లేదని తేలింది. వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంక్‌కు లేదు. విదేశీలు అడిగితే తప్ప వివరాలు దాచాల్సిన అవసరం బ్యాంకుఉకు లేదు. కానీ దేశ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశించినా దోబూచులాడడం అన్నది సరికాదు. సార్వత్రిక ఎన్నికల్లోగా బాండ్ల రహస్యాన్ని బట్టబయలు చేయాలని, సమస్త వివరాలను ప్రజల ముందు ఉంచాలని సుప్రీంకోర్టు సంకల్పిస్తే, ఎన్నికలు ముగిసేవరకూ ఆ రహస్యాన్ని దాచాలని బ్యాంకు చూసింది. దీనిపై ఆగ్రహించిన సుప్రీంకోర్టు గడువు ఏ మాత్రం పొడిగించకుండా బ్యాంకును గట్టిగానే ఆదేశించింది. వివరాలు వెల్లడించాల్సిందేనని కొంత గట్టిగానే ఆదేశించింది. సుప్రీం ఆగ్రహంతో విధిలేక అది ఎన్నికల సంఘానికి సమాచారాన్ని అందించాల్సి వచ్చినప్పటికీ, కీలకమైన లింకులు లేకుండా చేసి, సర్వోన్నత న్యాయస్థానం తీర్పువెనుక స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు, ఎన్నికల సంఘం విడుదల చేసిన సమాచారం దేనికదిగా ఉంటూ ఏ పార్టీకి ఏ దాత ఎంత ఇచ్చాడన్న వివరాలను జతచేయగలిగే అవకాశం లేకుండా జాగ్రత్తపడ్డ తీరు అనుమానాలు రేకెత్తిస్తోంది. కంపెనీలకు, పార్టీలకు మధ్య బాండ్లతో ఏర్పడిన బంధం అనండి లేదా క్విడ్ ప్రోకో అనండి..అది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఎందుకంటే ఏ కంపెనీకి అధికార పార్టీవారు ఫేవర్ చేస్తున్నారో కూడా తేలిపోతుంది. సుప్రీంకోర్టు ఈ ఎన్నికల బాండ్ల విధానాన్ని రద్దుచేయడానికి ప్రధాన కారణం ప్రతీదశలోనూ ఉన్న గోప్యతే. రాజకీయ పార్టీలకు గుప్తనిధులను సమకూర్చిపెట్టే ఈ విధానానికి కర్తగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టు ఏమిచెప్పినా, ఎంత మొత్తుకున్నా వివరాలు బట్టబయలు కకూడదని అనుకుంటోంది. వివిధ పారిశ్రామిక వేత్తల సంఘాలు సంస్థలు కూడా ఏవో కేసులు వేస్తూ, ప్రత్యేక అభ్యర్థనలు చేస్తూ కోర్టును ఇబ్బంది పెడుతున్నాయి. చివరకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడా బరిలోకి దిగారు. ఎన్నికల బాండ్లమీద కోర్టుకు ఎక్కి విజయం సాధించినవారు, ఆ వివరాలను వక్రీకరిస్తున్నారని, బాండ్ల లెక్కలను తారుమారు చేస్తున్నారని సోమవారం తుషార్ మెహతా కోర్టుకు ఫిర్యాదుచేశారు. కోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని ఒక ఎజెండా ప్రకారం ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురిచేస్తున్నారనీ, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన వాదన. ఎన్నికలబాండ్ల విధానాన్ని న్యాయస్థానం కొట్టివేయడం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారపక్షానికి ఇబ్బంది కలిగించే విషయమే. అయితే సుప్రీం ఆదేశాలను తూచ తప్పకుండా అమలుచేయకుండా దాచిపెట్టే క్రమంలో ఎస్‌బిఐ వ్యవహరిస్తున్న తీరే ప్రభుత్వాన్ని అప్రదిష్టపాల్జేస్తున్నది. అనుమానాలకు తావిచ్చేలా చేస్తోంది.

## ఢిల్లీ లిక్కర్ కేసులో ట్విస్ట్

మొదటిపేజీ తరువాయి..

కావేరీ బవేజా నియమితులయ్యారు. ఢిల్లీ హైకోర్టు జ్యుడీషియల్ సర్వీసెస్‌లోని మరో 26 మంది న్యాయమూర్తులు కూడా బదిలీ అయ్యారు. అనూహ్యంగా జడ్జి నాగ్‌పాల్ కూడా బదిలీ కావడం గమనార్హం. మరోవైపు ఎమ్మెల్సీ కవితను ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ కలిశారు. కవితతో భేటీ అనంతరం ఈడీ కార్యాలయం నుంచి ఆయన వెళ్లిపోయారు.

## శరద్ పవార్‌కు సుప్రీంలో ఊరట



మొదటిపేజీ తరువాయి..

శరద్ పవార్ పేరుని గానీ, ఫోటోలను గానీ ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకుండా అజిత్ పవార్ వర్గాన్ని అత్యున్నత న్యాయస్థానం నిషేధించింది. అలాగే, గడియారం గుర్తుకు సంబంధించిన వివాదాస్పద అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ గడియారం గుర్తు 'కోర్టులో పరిశీలనలో ఉందని' పబ్లిక్ నోటీసు జారీ చేయాలని అజిత్ పవార్ వర్గాన్ని కోర్టు చెప్పింది. ఇంగ్లీష్, హిందీ, మరాఠీ భాషల్లో ఈ నోటీసులు ఇవ్వాలని.. అన్ని ప్రచార ప్రకటనల్లో కూడా ఆ అంశాన్ని ప్రస్తావించాలని సూచించింది. అంతకుముందు.. అజిత్ పవార్ వర్గాన్ని నిజమైన ఎన్‌సీపీగా ప్రకటిస్తూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదిలావుండగా.. రాజకీయ ప్రయోజనాల కోసం పేరు, ఫోటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ శరద్ పవార్ వర్గం గతవారం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ప్రత్యేకంగా పార్టీ ఉన్నప్పుడు శరద్ పవార్ ఫొటోను ఎందుకు వినియోగిస్తున్నారని అజిత్ వర్గాన్ని కోర్టు ప్రశ్నించింది. సొంత పార్టీ గుర్తింపుతో ముందుకు వెళ్ళాలని సూచించింది. శరద్ పవార్ పేరు, చిత్రాలను ఉపయోగించబోమని హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణలో భాగంగానే తాజాగా శరద్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కొత్త చిహ్నాన్ని జారీ చేసింది.

## జార్ఖండ్ గవర్నర్‌కు అదనంగా తెలంగాణ బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి..

స్థానిక బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 9.10కి రాంచీ ఎయిర్ పోర్టు నుంచి విమానంలో హైదరాబాద్ కు పయనం అవుతారు. రాత్రి 10.55 గంటలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 11.35 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ కు చేరుకోనున్నారు. బుధవారం ఉదయం 11:15 నిలకు తెలంగాణ గవర్నర్‌గా సిపి రాధాకృష్ణన్ అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్మం ఆమోదించారు. అనంతరం తెలంగాణ కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ కొనసాగనున్నారు.

## తెలంగాణ హైకోర్టుకు మరో ఇద్దరు జడ్జిలు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ




చేశారు. సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో జస్టిస్ మౌసమి భట్టాచార్య బదిలీకి సంబంధించి కేంద్రానికి సిఫారసు చేసింది. ఇక మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్ తనను బదిలీ చేయాలని కొలీజియానికి విన్నవించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల ఆధారంగా వీరి బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. 1967లో పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన జస్టిస్ మౌసమి భట్టాచార్య 1997లో న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలు పెట్టారు. కోల్‌కతా, పట్నా, ఢిల్లీ, హైదరాబాద్ హైకోర్టుల్లో వాదనలు వినిపించారు. 2017 సెప్టెంబర్‌లో కోల్‌కతా హైకోర్టుకు అదనపు జడ్జిగా, 2019లో శాశ్వత జడ్జిగా నియమితులయ్యారు. జస్టిస్ సుజయ్ పాల్ 1990లో మధ్యప్రదేశ్ బార్ అసోసియేషన్‌లో పేరు నమోదు చేసుకున్నారు. 2011లో మధ్యప్రదేశ్ అదనపు జడ్జిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

## 2026 నాటికి దేశంలో తొలి బుల్లెట్ రైలు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. అహ్మదాబాద్- ముంబయి హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మాణం పొడవు 508 కిలోమీటర్లుగా ఉంది. 2028లో పూర్తిస్థాయి విస్తరణ పూర్తవుతుందని ఆయన అన్నారు. తద్వారా ఈ ప్రాజెక్టు మార్గంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. జపాన్ కు చెందిన షింకన్‌సెన్ టెక్నాలజీ సహాయంతో రూ. 1.10 లక్షల కోట్ల అంచనా వ్యయంతో బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. 2026 నాటికి సేవలు ప్రారంభమవుతాయని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. థానే నుంచి ముంబయి చేరుకోవడానికి ఈ మార్గం సముద్ర సొరంగం గుండా సాగుతుంది. ఈ మేరకు సముద్ర సొరంగం పనులు ప్రారంభమయ్యాయి. ముంబయి, అహ్మదాబాద్ మధ్య మొదటి హై-స్పీడ్ రైలు కారిడార్ 320 కిమీ వేగంతో బు÷-లలెట్ రైళ్లను నడుపుతుందని కేంద్రం 2017లోనే ప్రకటించింది. రైల్వేల ద్వారా అధునాతన ప్రణాళికకు అన్ని స్థాయుల్లో కృషి, కమ్యూనికేషన్ అవసరమని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## మావోయిస్టులకు భారీదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టులు ప్రవేశిస్తుండగా వారిని భద్రత బలగాలు చుట్టుముట్టాయి. పోలీసుల అలికిడి విన్న మావోలు కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. హతమైన మావోయిస్టులు తెలంగాణ కమిటీకి చెందిన వారిగా గుర్తించారు. మృతి చెందిన మావోలలో ఇద్దరిపై రూ.36 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలంలో నుంచి ఎకె 47 తుపాకులు, మందుగుండు సామాగ్రి, సాహిత్య పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులలో మంచిర్యాల డివిజన్ కమిటీ సెక్రటరీ వర్గీస్, చెన్నూరు ఏరియా కమిటీ సెక్రటరీ మగ్తూ, కుర్సంగ్ రాజు, కుడిమెట్ట వెంకటేశ్‌లుగా గుర్తించారు.



## మహారాష్ట్రలోనూ బిఆర్ఎస్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ అధిష్టానం క్లారిటీ ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ నేతలు ఎవరిదారి వారు చూసుకుంటున్నారు. తాజాగా మహారాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మాణిక్‌రావు కదం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు కారు దిగి వెళ్లిపోతున్నారు. మానిక్‌రావు కదం మహారాష్ట్రలో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. గతంలో కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి.. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. మొదటగా మహారాష్ట్రలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా మహారాష్ట్రలో పలు పార్టీల



నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి చెందటంతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ కొంత నిరుత్సాహనికి లోనయ్యారు. ప్రస్తుతం తెలంగాణలోని లోక్‌సభ స్థానాపై గులాబీ బాస్ ఫోకస్ పెట్టారు. దీంతో మహారాష్ట్ర నేతలు కేసీఆర్ వైఖరిపై అసంత?ప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌ను వీడిన మాణిక్‌రావు కదం ఎన్సీపీలో చేరారు. గత ఏడాది జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు కొంతమేర ప్రభావం చూపించగలిగారు. దీంతో మహారాష్ట్రలో ఇక నుంచి జరగబోయే ఎన్నికల్లో పోటీచేయాలని కేసీఆర్ భావించారు. కాని తెలంగాణలో ఫలితాల తర్వాత గులాబీ బాస్ సైలెంట్ అయినట్లు తెలుస్తోంది.

## హిందూశక్తిని నాశనంచేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..


వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రూపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అసత్యాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతపీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు. తాను కూడా శక్తి ఉపసాకుడినని మోడీ చెప్పారు. ఇ శక్తిని నాశనం చేస్తామని కాంగ్రెస్, డిఎంకెకు చెందిన కూటమి అంటోందని ఆయన ఆరోపించారు. అంతేగాక ఇండియా కూటమి నాయకులు కావాలనే పదేపదే హిందూ మతాన్ని అవమానిస్తుంటారని, బాగా ఆలోచించే వారు ఆ పని చేస్తుంటారని ప్రధాని దుయ్యబట్టారు. ఇతర మతాలు వేటినీ వారు దూషించరని, కాని హిందూ మతాన్ని తిట్టడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని



ఆయన చెప్పారు. అందుకే తమిళనాడు సంస్కృతితో ముడిపడిన సెంగోల్‌ను పార్లమెంట్‌లో ప్రతిష్టించడాన్ని వారు వ్యతిరేకించారని, ఆయన ఆరోపించారు. శక్తిని అంతం చేయాలనుకున్న వారు తామే నాశనమైపోయారని మన పురాణాలు చెబుతున్నాయని, తమిళనాడు ప్రజలు కూడా ఏప్రిల్ 19న శక్తి వ్యతిరేకులను అంతం చేయాలని పరోక్షంగారాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రస్తావిస్తూ ప్రధాని పిలుపునిచవ్చారు. మాజీ ముఖ్యమంత్రి జె జయలిత బతికున్న రోజుల్లో ఆమె పట్ల డిఎంకె ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. డిఎంకె నిజస్వరూపం ఇదేనని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా డిఎంకె వ్యతిరేకించిందని ఆయన అన్నారు. ఈ కారణంగానే తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ప్రధాని చెప్పారు. మహిళా వ్యతిరేకి అయిన డిఎంకెను ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం నుంచి దూరం కాగానే దేశంలో 5జి స్థాయి కమ్యూనికేషన్ వచ్చిందని ఆయన చెప్పారు. అయితే డిఎంకె దృష్టిలో 5జి నిర్వచనం తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన ఐదవ తరం పాలించడమేనని మోడీ విమర్శించారు. 2జి కుంభకోణానికి పాల్పడి డిఎంకె దేశానికి, తమిళనాడుకు అపఖ్యాతి తీసుకువచ్చిందని ఆయన అన్నారు. మోడీ తన ప్రసంగంలో 10 సంవత్సరాల క్రితం సేలం జిల్లాలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త ఆడిటర్ వి రమేష్‌ను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. 2013లో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రమేష్‌ను తలచుకుని భావోద్వేగంతో ఆయన గొంతు మూగబోయింది. కొద్ది సేపటికి తేరుకున్న ఆయన పార్టీకి రమేష్ అందచేసిన సేవలను గుర్తు చేశారు. ఆడిటర్ రమేష్‌ను తాను మరవలేనని, దురదృష్టవశాత్తు రమేష్ మన మధ్యలో లేరని ఆయన చెప్పారు. పార్టీ కోసం రాత్రిపగలు కష్టపడ్డ రమేష్ మంచి వక్తని ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్‌కు నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ తన ప్రసంగంలో తమిళ భాషను కూడా కీర్తించారు. కాగా..సభ ప్రారంభానికి ముందు ఓపెన్ రూఫ్ టాపు వాహనంలో సభా వేదిక వద్దకు వచ్చిన ప్రధానికి 11 శక్త అమ్మవార్లు ప్రత్యేక స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షంలోని బహిష్కృత ఎఐఎడిఎంకె నాయకుడు ఓ పన్నీర్‌సెల్వన్, పిఎంకె వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్, ఎఎంఎంకె నాయకుడు టిటివి దినకరన్ తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు.

## జితేందర్ రెడ్డికి సత్కారం

హైదరాబాద్,మార్చి19 : రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి జితేందర్ రెడ్డిని సామాజిక వేత్త,హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు కాశీనాథ్ సత్కరించారు. మంగళవారం



డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ కె.కాశీనాథ్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డిని వారి కుటుంబసభ్యులను కలుసుకుని మాట్లాడారు. న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ,తెలంగాణ ప్రభుత్వానికి క్రీడల సలహాదారుగా నియమితులైనందుకు అభినందనలు తెలిపి సత్కరించారు.

## ప్రజావాణికి తాత్కాలిక బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రజావాణి కార్యక్రమానికి డిసెంబర్ శ్రీకారం చుట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు.మే 13న రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నాది. జూన్



4న ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటించనున్నారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 6న ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగుస్తుంది. దాంతో జూన్ 7 నుంచి తిరిగి ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగించనున్నట్లు నోడల్ అధికారి వెల్లడించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేవారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూముల సంబంధిత సమ్యలు, ధరణి, ఆరోగ్యం,నిరుద్యోగం అంశాలపైనే ప్రజలు ప్రభుత్వానికి ఎక్కువ వినతిపత్రాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. వారానికి రెండు రోజులు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తోంది. మంగళవారం, శుక్రవారాల్లో కచ్చితంగా ప్రజావాణి నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలోనే నిర్ణయించారు. ఆ రెండు రోజుల్లో జ్యోతిరావ్ పూలే ప్రజాభవన్‌కు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకునేవారు.

## మహిళలను విచారించడంలో మార్గదర్శకాలు

మొదటిపేజీ తరువాయి..

కేసులో తనను అరెస్ట్ చేయవద్దంటూ దాఖలైన పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత (ఓఒఅ ఐజీలతిబిరజీ) తరపు న్యాయవాది ఉపసంహరించుకున్నారు. పిటిషన్ ఉపసంహరణకు జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేసినందున గతంలో ఆమె దాఖలు చేసిన పిటిషన్ నిరర్ధకం అయినట్లు ఆమె తరుపు న్యాయవాది విక్రమ్ చౌదరి పేర్కొన్నారు. కవిత పిటిషన్ ఉపసంహరణకు ఈడీ తరపు న్యాయవాది ఎస్వీ రాజు అభ్యంతరం తెలపలేదు. కాగా.. తన అరెస్ట్ అక్రమమంటూ దాఖలు చేసిన ఎమ్మెల్సీ కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు (÷ూబూసు।ప। అనీబీసబి)లో నేడు విచారణ జరిగింది. కవిత తరపున వాదించాల్సిన సీనియర్ కౌన్సిల్ కపిల్ సిబల్ (ఐజూతి ÷ూతిశిజీ) వేరే కోర్టులో బిజీగా ఉన్నందున 11 గంటలకు విచారణను ధర్మాసనం వాయిదా వేసింది. ఈ క్రమంలోనే తన అరెస్ట్‌పై కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై 11 గంటలకు సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. కవిత అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య.. సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత.. సోదరుడు ప్రశాంత్ రెడ్డిలను కలుసుకునేందుకు న్యాయస్థానాన్ని కవిత అనుమతి కోరారు. ఈ క్రమంలో తల్లీ, కుమారులు, కుటుంబసభ్యులను కలిసేందుకు కవితను న్యాయస్థానం అనుమతించింది.

అయితే.. ఈడీ కస్టడీకి అనుమతించిన శనివారం రోజు భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావు, కజిన్ బ్రదర్స్ పి శ్రీధర్, ప్రణీత్ కుమార్, పీఏ శరత్ చంద్రలను కలుసుకునేందుకు కోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న ఏడు రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బంధువులను కలుసుకునేందుకు కవితకు న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎక్కువ మందిని కలవడం వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని ఈరోజు కవిత తాజా పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ముందుగా అనుమతించిన వారిలో కేటీఆర్ పేరుతో పాటు తల్లి, కుమారులు, సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్ రెడ్డి కలిసేందుకు అనుమతించాలని కవిత తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఆ మేరకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరపు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని కవిత తరపున న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు.

**CHANGE OF NAME**

I, **MAHEJABEEN FATIMA W/O MOHAMMED AYYUB KHAN (Old name)** born on 06-06-1969 at Adilabad hereby changing my name and henceforth in future I would be known as **MAHEJABEEN KHANAM W/O MOHAMMED AYYUB KHAN (New Name)** R/o H.No.12-113, Saraswathinagar, Adilabad- 504001, Telangana.

**DECLARANT.**
**MAHEJABEEN KHANAM**
**W/O MOHAMMED AYYUB KHAN**
**Place: Adilabad**
**Date : 19-03-2024**

# రాజకీయంగా ఎదిగేందుకు బహుజనవాదాన్ని అడ్డం పెట్టుకుంటూరా

## మద్దెల భవాని, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు



ప్రజాజ్యోతి మార్చి 19(చెన్నూరు)

రాజకీయంగా ఎదిగేందుకు బహుజనవాదాన్ని అడ్డం పెట్టుకుంటూరా అని పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు మద్దెల భవాని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పా టు చేసిన నిరసనలో అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆమె తన ఆవేదనను వెళ్ళబుచ్చారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లాంటి వారు మహనీయుల ఆశయాలను తాకట్టు పెడుతున్నారని, బహుజనవా దం ఎత్తుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను నమ్మి ంచి గొంతు కోసే విధంగా నేడు వారి యొక్క పద్ధతులు ఉన్నాయని, బీఆర్ఎస్ లో చేరగానే అది తెలిసిపోయిం దని ఆమె అన్నారు. మొన్నటి వరకు కుటుంబ పాలన దొరలపాలన నియంత పాలన అంటూ వ్యతిరేకించిన ప్రవీణ్‌కుమార్‌కు నేడు దొర గౌతమ బుద్ధుడుగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా, జ్యోతి రావు పూలేగా కనిపి స్తున్నాడా అని ప్రశ్నిం చారు. ఈ రోజు ఆయన చేసిన మోసం చూస్తుంటే ఐదు సంవత్స రాలకు ఒక్కసారి వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ఆడటానికి అనేక జట్టులు పోటికి వచ్చినట్లే అన్నిస్తుందని, ఎన్ని కలు వచ్చినా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి క్రికెట్ జట్టు మాదిరిగా ప్రవీణ్ కుమార్ లాంటి ఆశా వాహుల కారణంగా పార్టీలు పుట్టు కొస్తున్నాయని ఆమె అన్నారు. చిన్న చిన్న సమస్య లతో సతమత మవుతూ స్వార్థానికి సాలంబన కోసం పార్టీలు ఇలాగే కనుమరుగవుతాయనే వాస్తవ సత్యం మాకు అర్థమవు తుంది ఆమె అన్నారు. దొర వదిలినా బాణం అని ఎంతోమంది అన్నప్పటికీ ఎవరి మాటలు పట్టించు కోకుండా వారిని నమ్మకుండా మీ మీద పూర్తి నమ్మ కంతో విశ్వాసంతో పని చేసినం దుకు ఈరోజు మా దళిత బహుజన ప్రజలందరికీ నమ్మక ద్రోహం చేశా రని, నమ్మి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పితే అంగ ట్లో అమ్ముడుపోయారనే వాస్తవం తేలిపోయిం దని, ప్యాకేజీ ముటిందని వాస్తవం చెప్పాలంటే మీకు బహు జన ప్రజానీకంపై ఎలాంటి జాలి దయా లేని వారని ఆమె అన్నారు.

అదే విధంగా గత ముప్పై సంవత్స రాలుగా మాదిగ హక్కుల కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ గారు కూడా అదే బాట పట్టారని, నేను మాదిగను అని రోడ్డుమీద చెప్పుకునే అటువంటి స్వేచ్ఛ అవకాశం మీ ద్వార వచ్చినందుకు నేడు తెలంగాణ ఎంపీ ఎన్నికల సందర్భంగా బీజేపీకి అమ్ముడు పోయారని ఆమె ఎద్దేవా చేశారు. ఇప్ప టికైనా మీ నీచ రాజకీయాల కోసం బహుజనులను వాడుకోవద్దని, స్వలాభాల కోసం బహుజనుల పేరుతో రాజకీయం సిగ్గుచేటని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ మంచిర్యాల జిల్లా నాయకు రాలు శిరీష, చెన్నూర్ మండల నాయకురాలు ప్రవ లిక, లక్ష్మి, పద్మ, దుర్గా, శ్రీలత, వసంత, ఐఎఫ్టీయూ చెన్నూర్ డివిజన్ అధ్యక్షుడు మాసాని రమేష్, పీవైఎల్ చెన్నూర్ మండల కార్యదర్శి తగరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూజలు



మందమర్రి , మార్చి 19 (ప్రజాజ్యోతి) :

జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళ వారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కుటుంబ సభ్యుల పేరిట అర్చనలు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. వర్మ నవీన్ అనే కార్యకర్త చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిస్తే కొండగట్టులో ముక్కులు చెల్లిస్తామని మొక్కు కోవడంతో ఎమ్మెల్యే కొండగట్టులో పూజలు చేసి నూట ఒక కొబ్బరి కాయలు కొట్టారు. ఎమ్మెల్యేతో పాటు అఖిల భారత యాదవ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బండి సదానంద యాదవ్ కూడా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాహనాల తనిఖీలు




నేరడిగొండ మార్చి 19( ప్రజాజ్యోతి ):
మంగళవారం మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద పార్లమెంట్ ఎన్నికల విధులలో భాగంగా ఇచ్చోడ సీఐ స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యం లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు, పార్ల మెంట్ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉన్నందువల్ల ప్రజలు నగదు విషయంలో అన్ని పత్రాలు ఉండాలని, నిరంతర తనిఖీలు ఎన్నికలు అయ్యేంతవరకు జరుగుతాయని పేర్కొన్నారు, ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బందితో సహా ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ట్రామ లైఫ్ సపోర్ట్ అనే అంశంపై శిక్షణ తరగతులు



రామకృష్ణాపూర్, మార్చి 19, (ప్రజాజ్యోతి ):

రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో మంగళవారం బేసిక్ లైఫ్ సపోర్ట్, యాక్యూట్ కరోనారీ సిం డ్రోమ్ అరెస్ట్ రహైత్మ్, అడ్వాన్స్ ట్రామ లైఫ్ సపోర్ట్ అనే అంశంపై ఈఎంఆర్ఐ జీవీకే ఫౌండేషన్ హైద రాబాద్ డాక్టర్స్ చే శిక్షణ తరగతుల ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు మార్చి 19 నుండి మార్చి 22 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నాలుగు రోజుల పాటు బెల్లం పల్లి రీజియన్, శ్రీరాంపూర్, మంద మర్రి, బెల్లం పల్లి (ఎస్.టి.పి.పి) డాక్టర్స్ స్టాఫ్ నర్స్ వార్డ్ బా య్స్‌కు అందించడం జరుగు తుందని అన్నారు. శిక్షణ అత్యవ సర సమయాలలో రోగికి అందిం చవలసిన వైద్యం గురించి అవగా హన కల్పించడం కోసం నిర్వహిం చడం జరుగుతుం దని, ఏరియా హాస్పిటల్ అడిష నల్ సీఎంఓ డాక్టర్ ఉష ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ జయవాని, ఏఐటీ యూసీ నాయకులు అక్బర్ అలీ, ఆంజనేయులు, ఫిట్ సెక్రెటరీ నాగేంద్ర బట్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ జావేద్, ఈఎంఆర్ జీవీకే డాక్టర్ రవి, ఈఎంఆర్ జీవీకే సంక్షేమ అధికారి జిదుల శ్రీనివాస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నిర్మల్ మార్చ్ 19 ( ప్రజాజ్యోతి )

మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో జరిగిన ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశానికి నిర్మల్ జిల్లా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ హాజరై కార్యక్రమా నికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన బిజెపి తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ ని మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో మూడువేల మంది ఎస్సీ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం లోని గ్రామంలో బస్తీ సంపర్క్ కార్యక్రమం నిర్వహించాలని , రేపటినుండి జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, మోర్చా నాయకులు కార్యక్రమంలో పనుల్లో నిమగ్నమై నరేం ద్ర మోడీ గారిని మూడోసారి ప్రధానమంత్రిగా గెలుపునకు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

## మనంగా బిఆర్ఎస్ నేత 'గౌలీకర్ శైలేందర్' జన్మదిన వేడుకలు



మౌలాలి, మార్చి 19, (ప్రజాజ్యోతి) :
బిఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం ఉపాధ్యక్షుడు గౌలీకర్ శైలేందర్ జన్మదిన వేడుకలు మంగళవారం మౌలాలిలోని తన నివాసంలో బంధు మిత్రుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భ ంగా మౌలాలిలోని వృద్ధాశ్ర మంలో ఒక్క పూట భోజ నం ఏర్పాటు చేశా రు. అలాగే మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డిని క్యాంప్ కార్యాల యంలో కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నా రు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన శ్రేయోభిలాషులు, ఆరె కటిక సంఘం సోదరుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి తన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరువుకున్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, శైలేంధర్ చేత కేక్ కట్ చేయించి, తినిపిం చారు. ఆయనను పూల బోకే, శాలువతో సన్మానిం చి హార్ధిక జన్మదిన శు భా కాంక్షలు తెలిపారు. శైలేందర్ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందా లని, ప్రజలకు తన సేవ లందించాలని పలువురు ఆకాంక్షించారు. దూర ప్రాంతాలలో ఉండి ఆయనను నేరుగా కలువ లేక పోయిన నాయకులు, శ్రేయోభిలాషులు, వాట్సప్ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా గౌలీకర్ శైలేందర్ మాట్లాడుతూ.. తాను నిరం తరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో మల్కాజిగిరి ప్రజలకు సేవలందిస్తానని చెప్పారు. ప్రజా సేవలోనే తనకు నిజమైన సంతృప్తి ఉంద ని ఆయన చెప్పారు. తనకు జన్మ దిన శుభా కాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే తో పాటు ఆయన పీఏ ము నుస్వామి, బిఆర్ఎస్ మల్కాజిగిరి సీనియర్ నేత మేకల రాముయా దవ్,



మైనార్టీ సెల్ మల్కా జిగిరి సర్కిల్ అధ్యక్షుడు హబీబుద్దీన్, మౌలాలి డివిజ న్ ఉపాధ్యక్షుడు గౌలీకర్ దినేష్ కుమార్, బిసీసెల్ అధ్యక్షుడు కాశీ యా దవ్, షౌకత్, ఆరె కటిక కుల సంఘం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకం



మందమర్రి , మార్చి 19(ప్రజాజ్యోతి) :
సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అది సాధ్య మవు తుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజు దుర్గ ప్రసాద్ అన్నారు. మంగళవారం వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ సఖి ఆధ్వర్యంలో శ్రీపతి నగర్ లో నిర్వహి స్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చాలా శక్తి మంతులని సమాజ గమనాన్ని మార్చే శక్తి వారికి మాత్రమే ఉంటుందని అన్నారు. మహిళలు శిక్షణ ద్వారా నైపుణ్యాలను పెంచుకో వడం వల్ల కుటుం బానికి ఆర్థికంగా అండగా నిలుస్తారని అన్నారు. శిక్షణ అనంతరం ప్రభుత్వం ద్వారా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తా నని చెప్పారు. వయో జన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడు తూ ప్రతి ఒక్క శిక్షకురాలు కనీసం చదువురాని ఐదుగురికి వయోజనులకు అక్షరా లు నేర్పించాలని అన్నారు. విద్య కు వయ సుతో సంబంధం లేదని సులభ పద్ధతిలో వారికి చదువు చెప్పాల న్నారు. వయోజ నులకు విద్య నేర్పడం ద్వారా వారి మన సుల్లో నిలిచిపోతారని అన్నారు. జ్ఞానాన్ని ఇతరులకు పంచితే సమాజం అభివృద్ధి చెందుతు ందని అన్నారు. ఈకార్యక్ర మంలో డి.అర్.పి కొండపల్లి అశోక్ రావు, శిక్షణ కేంద్రం కో - ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ట్రైనర్ యు. శారద, ఉప్పులేటి నరేశ్, రామసాని శేఖర్ శిక్షకులు పాల్గొన్నారు.

## అధికారుల సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలి




మందమర్రి , మార్చి 19(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియా స్టోర్స్ అధికారులపై చార్జి షీట్ సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని మంద మర్రి ఏరియా జిఎం ఏ. మనోహర్ కు మంగళవారం సీఎంఓఏఐ మంద మర్రి ఏరియా అధ్యక్షు లు రమేష్ మెమోరండం అందించడం జరిగిం ది. 2024 మార్చి 16న కాసిపేట 2 గని కార్మికుడు కర్రే రాజు మృతి చెందడం చాలా బాధాకరమైన విష యమని సీఎంఓఏఐ సంఘం తరపున అధికా రులు విచారణ వ్యక్తపరిచారు. ఇదిలా ఉండగా 2024 మార్చి 18న ఇద్దరు అధికా రులపై చార్జిషీ ట్ సస్పెన్షన్ ఇవ్వడం జరిగిందని ఈ విషయాన్ని డిఎంఎస్ అధికారుల విచారణ పురోగతిలో ఉన్నందున, మొత్తం వాస్తవాలు బయటకు రానప్పుడు అధికారులపై సింగరేణి యాజమాన్యం వెంటనే సస్పెన్షన్‌లో ఉంచాలనే నిర్ణయం తీసుకోవడం బాధాకరమని తెలిపారు. ప్రతిరోజు ఉత్పత్తి రక్షణలో ముందు ఉండి నడి పించే అధికారులపై ఇలా చర్యలు తీసుకోవడం మూలా న వారి మనోభావాలను దెబ్బ తీసిన ట్టుగా ఉందని కావున వారి కి ఇచ్చిన చార్జిషీట్ సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా అన్ని ఏరియాల జిఎంల ద్వారా సింగరేణి ఎండి కి మెమో రండం పంపించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఐడి డీజీఎం రాజన్న , కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, శాంతి కని ఏజెంట్ విజ య ప్రసాద్, సీఎంఓఏఐ మం దమర్రి ఏరియా అధ్యక్షులు ఎస్ రమేష్, సెక్రటరీ పైడిశ్వర్, మిగ తా సీఎంఓఏఐ అధికారులు, మందమర్రి ఏరియా అధికారులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ జడ్పీటీసీకి జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



నిర్మల్ మార్చ్ 19 ( ప్రజాజ్యోతి )

మంగళవారం రోజున సారంగాపూర్ జడ్పిటిసి, నిర్మల్ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కి సారంగాపూర్ మండల కాం గ్రెస్ పార్టీ నాయకులు, కొత్త కాపు పోతా రెడ్డి, గుండ్ల బట్టు భోజన్న, రేగుం ట గంగాధర్ సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ కలిసి నిర్మల్ లోని పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం సమర్పిం చారు. అలాగే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోరినారు.

## మల్కాజిగిరి లోక్ సభ నియోజక వర్గంలో బిఆర్ఎస్ దే విజయం

### భారీ మెజార్టీ తో "రాగిడి లక్ష్మా రెడ్డి" గెలుపు తథ్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మార్చి 19, (ప్రజాజ్యోతి):
త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి లో లో బిఆర్ఎస్ దే ఘన విజయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నేరేడ్ మేట్ డివిజన్ పరిధిలోని సరస్వతి ఫంక్షన్ హల్ లో బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు రావు ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడు తూ...ఈ ఎన్నికల్లో అధి ష్టానం నిర్ణయించిన బీఆర్ఎస్ మల్కాజి గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునికేసీఆర్ కు బహుమానం ఇద్దామన్నారు .మల్కాజిగిరిలో బీఆర్ ఎస్ గెలుపు ద్వారా 'కారు' సత్తా చాటి చెబుదామన్నారు. వచ్చే పార్లమెం ట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్య ధిక మెజారిటీతో గెలిపిం చాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. బీఆర్ ఎస్ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగా ణ రాష్ట్ర మా జీ ముఖ్యమంత్రి కే సీఆర్, కేటీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింద న్నారు. రాబోయే రోజు ల్లో బిఆర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావ డం తథ్యమని చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగా ణ రాష్ట్రం లో మల్కాజిగిరి తో పాటు అత్యధి క నియోజక వర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలవబోతు న్నారని ఆయ న ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలి పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, అల్వాల్ కార్పొ రేటర్ చింతల శాంతి శ్రీని వాస్ రెడ్డి, కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్ గౌడ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరే టర్ ఏ.కే. ముర్గేష్ , మాజీ కార్పొరే టర్లు, జగదీష్ గౌడ్, ఆకు ల నర్సింగరావు, సీనియ ర్ రావుల అంజయ్య, బద్ధం పరశురాం రెడ్డి, వీరేశం యాదవ్, భాగ్యా నంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, అమీన్, వెంకన్న, జీ కె హనుమంతు రావు, మధుసుధన్ రెడ్డి, కరం చంద్, ఢిల్లీ పరమేష్, డొలి రమేష్, లడ్డు, నరేం దర్ రెడ్డి, ఇబ్రహీం, దుం బాల సత్తయ్య, తులసీ సురేష్,చిన్నా యాదవ్, శివ కుమార్, చిందం శ్రీనివాస్, శ్రీని వాస్ గౌడ్, సతీష్, నేమూ రి శ్రీధర్, బైరు అనిల్, చంద్రమౌళి, గౌలీకర్ శైలేం ధర్, గౌలీకర్ దినేష్ కుమా ర్, వివిఎన్.రాజు, ఉపేంద ర్, ఆతిక్, ఫరీద్, ప్రభా కర్, నర్సింగ్ రావు, అరుణ్, వాసు, ఉద్యమ కారులు, నాయకులు, కార్య కర్తలు ,మహిళలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రకృతి ఆహారంతో వ్యాధులకు చెక్

### అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రకృతి భోజనం అందిస్తున్న : సాఫ్ట్వేర్ ఉద్యోగులు శశిధర్,రాజశేఖర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజాజ్యోతి):



మంథన్ గోడ్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో బీపీ షుగర్ థైరాయిడ్ వంటి సమస్యలతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఆహారం పెడుతూ అనారోగ్యాలకు చెక్ పెట్టేందుకు గ్రామానికి చెందిన శశిధర్, రాజశేఖర్ సాఫ్ట్వేర్ ఉద్యోగులు ముందుకు అడుగువేసి అద్భుతం సృష్టిస్తున్నారని ప్రకృతి వ్యవసాయ నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్ అన్నారు. మంగళవారం నారా యణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామానికి చెందిన శశిధర్ రాజశేఖర్ సాఫ్ట్వేర్ ఉద్యోగులు తమ గ్రామంలో చాలామంది కల్తీ ఆహారం తిని చిన్న వయసులో రోగాల బారిన పడి చనిపోతున్నారు. దృష్టిలో ఉంచుకొని ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం ద్వారా పండించిన ప్రకృతి భోజనం (ఆహారం) వ్యాధిగ్రస్తులకు అందించేందుకు నిర్ణయం తీసుకున్నారు. గత నెల ఫిబ్రవరి 8న మంథన్ గోడ్ గ్రామంలో 45 రోజులపాటు తమ గ్రామంలో ఉన్న కొందరితో పాటు వివిధ గ్రామాల నుంచి ఎంచుకున్న 60 మందికి పైగా వివిధ వ్యాధులతో అనారోగ్యంగా ఉన్నవారికి ప్రకృతి ఆహారం అందిం చాలని ప్రకృతి వ్యవసాయ నిపుణులు విజయరామ్ వారిచే భోజనశాలను ప్రారంభిం చారు. ఈనెల 23 వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం భోజనాల శిబిరాన్ని అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ప్రకృతి వ్యవసా య నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్ గారు సందర్శిం చారు. అనంతరం భోజన శిబిరానికి వచ్చిన ప్రజలతో కలిసి భోజనం చేస్తూ ప్రకృతి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం ఎలా ఉంది అని ఎలాంటి జబ్బులు ఉండేవి ప్రస్తుతం ఎలా ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు మాట్లాడుతూ మాకున్న బీపీ షుగర్ థైరాయిడ్ వంటి సమస్యలకు అన్ని రకాల మందులు వాడినా కూడా మా వ్యాధులు నయం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే వారిమని మా గ్రామానికి చెందిన శశిధర్,రాజశేఖర్ ఇద్దరు కలిసి సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం ద్వారా పండించిన ప్రకృతి ఉత్పత్తులతో భోజనశాల శిబిరాన్ని ఏర్పాటు చేసిన శిబిరంలో మాకు ఉన్న వ్యాధులకు వైద్య పరీక్షలు చేసుకొని గత కొన్ని రోజుల నుండి ప్రకృతి ఆహారం తీసుకోవడంతో మాకు ఉన్న వ్యాధులు తగ్గడంతో పాటు



ఆరోగ్యంగా ఉన్నామని అందరూ తమ వ్యాధుల పట్ల ఆయనకు వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసా య నిపుణులు ప్రకృతి వనం ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే తరానికి ఎడ్యుకేషన్ తో పాటు మన ప్రకృతి వ్యవసాయ గురించి కూడా వివరించి తెలియజేసి మన గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయం చేసి పండించిన పంటలతో ఆహారం తీసుకోవడంతో అనారోగ్యాలకు చెక్ పెట్టవచ్చని ఆయన అన్నారు. ఇలా ప్రకృతి వ్యవసాయం చేసి పంటలు పండిస్తే అప్పుడు తెల్లవారితే ప్రపంచం వైపు చూసేది మనం కాదు అని మన గ్రామం వైపే ప్రపంచం చూస్తుందని ఆయన వారికి వివరించారు. తప్పకుండా ప్రతి ఒక్కరు కూడా సుభాష్ పాలేకర్ వ్యవసాయ విధానం ద్వారా పంటలను పండించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శశిధర్ రాజశేఖర్, వెంకటయ్య గౌడ్ వై వీరేశం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణా రైల్వే స్టేషన్లో పోలీస్ జాగిలాలతో తనిఖీ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ జాగిలాలతో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. మంగళవారం క్రిష్ణా పోలీసులు,బాంబు స్కాడ్ క్రిష్ణా రైల్వే స్టేషన్ లో పోలీస్ జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు రవాణా చేసిన సరఫరా చేసిన అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే అనుమానిత వ్యక్తులు ఎవరైనా బ్యాగులు గాని, వాహనాలు గాని జన సామర్థ్యం గల ప్రాంతాల్లో, పబ్లిక్ ప్రదేశాలలో వదిలివేయబడి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ సురేందర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు స్కాడ్, పోలీస్ జాగిలాలు, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజాజ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమయ్య తెలిపారు. మఖ్తల్ మండలంలోని ముష్టిపల్లి గ్రామనికి చెందిన మూడు ట్రాక్టర్ల డ్రైవర్లు బెల్లం నరేష్,మేకల ఆనంద్, మేకల శ్రీహరి అదే ముష్టిపల్లి గ్రామ వాగు నుండి మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో పెద్ద కడమూరు వైపు వెళుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. విచారించగా ట్రాక్టర్ ముష్టిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కురుమయ్య తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఆక్రమంగా ఇసుక తరలిస్తే కేసు నమోదుతో సహా, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించే

## మాస సంచిక నిలువురాళ్లు

-మండల విద్యాధికారి వెంకటయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజా జ్యోతి):



మంగళవారం మఖ్తల్ మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం నందు మండల విద్యాధికారి వెంకటయ్యకు "నిలువు రాళ్లు" మూడవ మాస సంచికను వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ విద్యా ప్రగతి, స్ఫూర్తి దాయక కథనాల సమాహారంతో, జిల్లాలోని వివిధ క్షేత్రాల ప్రాముఖ్యత కథనాలతో, మహనీ యుల జీవిత చరిత్రలు,నీతి కథలు, జిల్లావ్యా ప్తంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అవలం బిస్తున్న వినూత్నమైన బోధనా పద్ధతులు, వివిధ పండుగల ప్రాముఖ్యతలు,మొదలగు అంశము లతో దిగ్విజయంగా మన నిలువురాళ్లు మాస సంచిక రెండు సంచికలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని మూడవ సంచికలోకి అడుగుపెట్టడం సంతోషక రమని, ఆనందదాయకమని అన్నారు. మూడవ సంచిక ఈ మార్చి నెల మూడవ నిలువురాళ్లు సంచికను మీకు అందిస్తున్నామని, ప్రతినెలా అందించే ఇట్టి మాస సంచికను ప్రతి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అందరూ వినియోగించుకొని మాస సంచికలోని పలు అంశాలను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేయాలని అన్నారు. వివిధ పాఠశాలలో అవలంబిస్తున్న వినూత్న బోధన పద్ధతులను, విద్యార్థుల సృజనా త్మకత చిత్రమాలికలను, రచనలను, పద్యాలను, వివిధ పాఠశాలల్లో అభివృద్ధికై చేపడుతున్న కార్యక్రమాలను, నిలువురాళ్లు మాస సంచిక ద్వారా తెలియజేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపియు పిఎస్ పంచలింగాల పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.భీమ్ రెడ్డి,మండల వనరుల కేంద్రం ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, అల్తాఫ్ హుస్సేన్, సీఆర్పీలు సుగుణ, సునీత, పరిమళ,పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు

:మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజా జ్యోతి) :

శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మంగళవారం రోజు సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన లింగంపల్లి, కర్ని,దాసరి దొడ్డి గ్రామాలలో పోలీసులు,కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగింది అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు, పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మాజీ సర్పంచులు ఆందోళన



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 19 (ప్రజా జ్యోతి):

పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ సర్పంచుల ఆందోళన చేపట్టారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని 39 గ్రామ పంచాయతీల సర్పంచులు తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. సర్పంచులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యంతో దాదాపు రెండు నుంచి మూడు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయంటూ తెలిపారు. తమ గ్రామాలలో చేసిన పనులన్నిటికీ ఇప్పటి వరకు బిల్లులు రాకపోవడంపై తాము అప్పులపాలు అయ్యామంటూ వాపోయారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ తాజా మాజీ సర్పంచులు స్థానిక అధికారి ఎంపిడిఓకి వినతి పత్రం అందజేశారు.

### నరేంద్రమోదిని మళ్ళీ ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా

## ప్రతి ఒక్కరు పని చేయాలి

మహబూబ్ నగర్ మార్చి 19 ( ప్రజాజ్యోతి బ్యూరో )



లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మంగళ వారం మహబూబ్ నగర్ లోని కాళీకాంబ కళ్యాణమండపంలో జరిగిన విస్తృత స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థి డీకే అరుణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోదిని మళ్ళీ ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఒక అభ్యర్థిగా పని చెయ్యాలన్నారు, ఈసారి ప్రజల్లో ఈ ఓటు మోదీ కోసమే మళ్ళీ మోదీనే రావాలి అన్న నినాదం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మాజీ ఎం. ఎల్.సి రాంచందర్ రావు, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి చితరంజన్ దాస్, క్రమశిక్షణ సంఘం నాయకులు నాఘు రావు నామోజీ, పార్లమెంట్ కో – కన్వీనర్ నర్సిం హా గౌడ్, పార్లమెంట్ కో – కన్వీనర్ బీమ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ్ పేట్ జిల్లా అధ్యక్షులు పగుడాకులశ్రీనివాసులు, మహబూబ్ నగర్ మాజీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి, వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జిలు పాల్గొన్నారు.


## పోషక ఆహారంపై అవగాహన



మిడ్జిల్ మార్చి 19 ( ప్రజాజ్యోతి )

మండల పరిధిలోని వేముల మసిగుండ్లపల్లి గ్రామాలవున్న అంగన్వాడి సెంటర్ల లో పోషక ఆహారంపై సూపర్వైజర్ కల్పన. అంగన్వాడి టీచర్లు స్వరూప రాణి అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్ ద్వారా గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు విద్యార్థులకు అందజేసే పోషక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అందజేసే మురుకులు. బాలామృతం గుడ్లు వివిధ రకాల ఆహారాన్ని ప్రభుత్వం అందజేసే గ్రామాల్లో ఉండే పేద ప్రజల పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని అందులో భాగంగా అంగన్వాడి సెంటర్లో అందజేసే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా తల్లి, పిల్లలు. ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆకుకూరలు పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

## కందూరులో అన్నదానం చేసిన మున్నూరు రమేష్



దేవరకద్ర, మార్చి 19 (ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో జమ్ములమ్మ గుడి నిర్మాణం, దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మంగళవారం బిజెపి జిల్లా నాయకులు మున్నూరు రమేష్ తన సొంత డబ్బులతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫత్తేపూర్ మైసమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు



మహబూబ్ నగర్ మార్చి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ మండల పరిధిలోని ఫత్తేపూర్ మైసమ్మ దేవాలయంలో మంగళవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వాదము ఇచ్చి అమ్మవారి శేష వస్త్రంతో పాటు గా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, ఇఓ మదనేశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయ కులు సుధాకర్ రెడ్డి, బి.రాఘవేంధర్, యం.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



వనపర్తి టౌన్, మార్చి 19(ప్రజాజ్యోతి)

వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ప్రముఖ న్యాయవాదులు డి కిరణ్ కుమార్ అదేవిధంగా ప్రస్తుత బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ యాదవ్ లు మంగళవారం నామినేషన్లను ఎన్నికల అధికారి ఉత్తరయ్య కు సమర్పించారు. ఈ నెల 28న ఎన్నికలు జరుగనున్నాయి. వైస్ ప్రెసిడెంట్, జర్నల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, లైబ్రరీ సెక్రెటరీ ,ట్రెజరర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ, లేడీ రిప్రజెంటేటివ్ తో పాటు ఐదు మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లను బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎన్నుకోను న్నారు. అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడవుతాయని ఉత్తరయ్య తెలిపారు.

## వనపర్తి పుర చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేసిన గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్, మార్చి 19(ప్రజా జ్యోతి):



బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం మేరకు పార్టీలో మరోకరికి అవకాశం కల్పిం చడానికి ఛైర్మెన్, వైస్ చైర్మన్ పదవుల నుండి స్వచ్ఛందంగా వైదోలుగు తున్నట్టు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ లు అన్నారు. వనపర్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు స్వచ్ఛందంగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మెన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాలుగేళ్ల నాలుగు మాసాలు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారం తో పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని అన్నారు. సహకరించిన పార్టీకి, కౌన్సిలర్లకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, సయ్యద్, జామీల్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, మహేష్, పాకనాటి కృష్ణ, నాగన్న యాదవ్, బాషా నాయక్, నాయకులు ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, శరవంద, స్టార్ రహీమ్, ఎల్ఐసి కృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

* మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్

**తొర్రూరు, మార్చి 19 ( ప్రజా జ్యోతి )** రానున్న వేసవికాలంలో తొర్రూరు పట్టణంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పీ శాంతి కుమార్ అన్నారు. మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తెలియజేయునది. ఏమనగా పాలేరు రిజర్వాయర్ యందు వాటర్ స్టోరేజ్ లేనందున మిషన్ భగీరథ వాటర్ తొర్రూర్ పట్టణానికి తగినంతగా ఇవ్వలేక పోతున్నామని మాదిరిపురం ఫిల్టర్ బెడ్ అధికారులు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. అట్టి సూచనల ప్రకారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కు పట్టణంలో గల మంచినీళ్లు బావిని మరియు చర్ల బావిని శుభ్రపరిచి మరియు రిపేరు చేయించి తొర్రూర్ పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చూడవలసిందిగా ఆదేశించినారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రెండు బావిలను శుభ్రము మరియు మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈ రెండు భావిలో వాటర్ టెస్ట్ కు గాను మాదిరిపురం ఫిల్టర్ బెడ్ ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు అక్కడి అధికారులు వాటర్ టెస్టింగ్ చేసి రిపోర్టు సమర్పించడం జరిగినది రిపోర్టు యందు ఈ యొక్క బావిలో వాటర్ ను కాచి చల్లార్చిన తర్వాతనే త్రాగాలని సూచించారు. పట్టణ ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బావిఅపరిశుభ్రంగా ఉన్న భావిని శుద్ధి చేయించాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 19(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణంలోని పత్తి పాక రోడ్డు లో గల 20వ వార్డు మంగళ్ కాలనీలోని సయ్యద్ రేష్మ ఆధ్వర్యంలో మంగళవారం మంచినీటి బావి వద్ద స్థానికులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ కమిషనర్ మరియు స్థానిక ఎమ్మెల్యే కాలనీ వాసుల పై శ్రద్ధ చూపి వెంటనే కాలనీవాసులకు మంచినీటి అవసరాలు తీర్చాలని కాలనీకి దగ్గర్లో ఉన్న మంచినీళ్ల బావి ఒకటే ఉండడం మిషన్ భగీరథ నల్లాలు ద్వారా మూడు రోజులకు ఒక్కసారి నీరు రావడం వల్ల సరిపోవడం లేదని దాని వల్ల బావినీరు వాడడం బావి పక్కనే ఉన్న స్మశాన వాటిక నుంచి వచ్చే బూడిద తదితర వస్తువులు బావిలో పడి అందులో ఉన్న నీటిని తాగడం వల్ల చిన్నపిల్లలు కాలనీవాసులకు స్కిన్ ఎలర్జీ, వివిధ రోగాలతో జబ్బుల బారిన పడుతున్నారని వెంటనే మంచినీటి భావిని శుద్ధి చేయించాలని మరియుఅందులో ఉన్న చెత్తచెదారాన్ని తీసివేసి బావి పైన ఒక కంచె ఏర్పాటు చేయాలనికాలినివాసులు మంచినీటి సౌకర్యం లేక సతమవుతున్నారనిమున్సిపాలిటీ సిబ్బంది త్వరగా స్పందించి మంగళ్ కాలనీలో మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బావిని శుద్ధిచేసి బ్లీచింగ్ పౌడర్ వేసి మంచినీటి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రేష్మ, భూక్య సుజాత, బాదావత్ నీలిమ భానోత్ కవిత, షేక్ రంజాన్, భానోత్ స్వాతి, సయ్యద్ ఫాతిమా, ఆగుర్తి స్రవంతి, ముత్యం అశ్విని పెద్ద ఎత్తున కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 19(ప్రజాజ్యోతి ):** మహబూబాబాద్ పట్టణములో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంటిసేరి హై స్కూల్, మరియు చైతన్య టెక్ స్కూల్ లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ పర్యవేక్షించారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్ష లు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**శాయంపేట మార్చి 19 ప్రజా జ్యోతి :** మండలంలోని రాజు పల్లి గ్రామానికి చెందిన ఆవుల దిలీప్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న శ్రీ మహేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. దిలీప్ కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, సంఘం తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయం కింద 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# ఒంటి పూట బడిలో ఉపాధ్యాయుల డుమ్మా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదు
- చాత కాకుంటే పోస్టింగ్ మార్చుకోని వెళ్ళిపొండి
- ఉపాధ్యాయులపై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు
- ఉపాధ్యాయులకు మండల విద్యా అధికారి వత్తాసు పట్ల అనుమానాలు
- ఉపాధ్యాయుల తీరుపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గరం..గరం..




**ఇనుగుర్తి మార్చి 19(ప్రజా జ్యోతి):**మండలంలోని కొమటిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సమయానికి రాకుండా,టైమ్ పాస్ జాబులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెళ్ళి సతీష్ ఓ తిరులో మండిపడ్డారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వస్తున్నా సమయానికి ఉపాధ్యాయులు రావడం లేదని,గత రెండు రోజులుగా ఇదే తంతు జరుగుతుందని ఎలాంటి డ్యూటీలు లేకున్నా పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో విధులలో ఉన్నాం అంటూ సాకులు చేప్తున్నారు. నిజం తెలుసుకుంటే కొమటిపల్లి పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయుల్లో కేవలం ఒకరికి మాత్రమే పరీక్షల విధులకు హాజరవుతున్నారని,మిగిలిన ఆరుగురు డుమ్మా కొడుతు విద్యార్థులతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా విద్యాధికారికి పాఠశాల ఆవరణం నుండి చరవాణి ద్వారా ఫిర్యాదును అందించామని,ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులు మాత్రమే ప్రార్థన చేసుకోవడం చాలా భాధకరం అన్నారు. పలు సార్లు మండల విద్యాధికారికి ఫిర్యాదు చేయగా కనీసం పట్టించుకోవడం లేదని,ఉపాధ్యాయులకు మండల విద్యాధికారికి లోపకారి ఒప్పందం ఉందా అంటూ మండిపడ్డారు. మండల విద్యాధికారి పట్టించుకోకుంటే,జిల్లా విద్యాధికారి ఫిర్యాదు చేశామని,రెండు రోజుల్లో ఉపాధ్యాయులపై విచారణ నిర్వహించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చర్యలు తీసుకోకుంటే శాసనసభ్యులు మరియు ప్రిన్సిపాల్ డైరెక్టర్ విద్యా శాఖకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఎంతటి వారినైనా సహించేది లేదని,చాత కాకుంటే పోస్టింగులు మార్చుకోని వెళ్ళిపొండి. తెలంగాణలో ఉపాధ్యాయులు కరువు పోలేదని హెచ్చరించారు.

**జిల్లా విద్యాధికారి వివరణ...**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెళ్ళి సతీష్ కొమటిపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేసింది వాస్తవమే.ఉపాధ్యాయులపై విచారణ చేపట్టి అసలు విషయాలు తెలుసుకోని,తప్పకుండా చర్యలు తీసుకుంటాం,పదవ తరగతి పరీక్షలను అడ్డం పెట్టుకొని పరీక్ష కేంద్రాల వద్ద విధులలో లేని ఉపాధ్యాయులు పాఠశాలకు డుమ్మాలు కొడితే చర్యలు తప్పవు

# గడ్చిరోలి జిల్లాలో ఎన్కౌంటర్‌పై తెలంగాణ పోలీస్ డేగ కన్ను




ఎస్సై భవాని సేన్

**కాళేశ్వరం మార్చి 19 (ప్రజా జ్యోతి):** కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు తెలంగాణ-మహరాష్ట్ర సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ కారణంగా కాళేశ్వరం పోలీసులు డేగ కన్ను వేశారు. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో కాళే శ్వరం అంతరాష్ట్ర బార్డర్ చెక్ పోస్ట్ వద్ద క్షుణంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఆయా రాష్ట్రాల నుండి వచ్చి పోయే ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. అనుమానితులు కనిపిస్తే విచారించి వివరాలు తెలుసుకొని వదిలేశారు. బీరసాగర్ గ్రామంలో స్థానిక ప్రజలతో సిఐ రాజేశ్వరరావు,ఎస్సై భవానీ సేన్ లు సమావేశం ఏర్పాటు చేసి కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచార ఇవ్వాలని, ఎవరికీ ఆశ్రయం కల్పించొద్దని, సూచించారు. గోదావరి తీర ప్రాంతాల్లోని గ్రామాలను అణువణువు తనిఖీలు చేస్తూ కూంబింగ్ విస్తృత పరిచారు. వారి వెంట పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర నిర్వహణలో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన ఎండోమెంట్ అధికారులు

* ఎండోమెంట్ అధికారులపై చర్యలకు డిమాండ్
* విలేకరుల సమావేశంలో జాతర కమిటీ డైరెక్టర్లు

**మొగుళ్లపల్లి, మార్చి19, (ప్రజాజ్యోతి):** ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన గల పెద్దవాగు బ్రిడ్జి వద్ద కొంగు బంగారమై వెలిసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతర గత 5 దశాబ్దాలుగా..ఎలాంటి అవాంతరాలు లేకుండా.. భక్తులకు సకల సౌకర్యాలను కల్పిస్తూ..జాతర ఉత్సవ నిర్వహణను కమిటీ సభ్యులు ఉత్సాహంగా నిర్వహించేవారు. కానీ ప్రస్తుతం ఎండోమెంట్ అధికారుల ఇష్టారాజ్యం జాతర నిర్వహణలో గొడవలకు ఆజ్యం పోసినట్లయింది. గత 2 సంవత్సరముల క్రితం జాతర నిర్వాహణ అనంతరం ఇచ్చిన 80 వేల రూపాయల కంట్రిబ్యూషన్ డబ్బులకు ఇప్పటి వరకు రశీదును ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు జాతర నిర్వాహన కమిటీ సభ్యులు ఎండోమెంట్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అలాగే గత నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగిన జాతర ఉత్సవాలు ఎండోమెంట్ అధికారుల ఇష్టారాజ్యంతో నిర్వహించడం పట్ల జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ..కోర్టును సైతం ఆశ్రయించారు. కోర్టులో కేస్ పెండింగ్ లో ఉన్నప్పటికీ జాతరలో భక్తులు హుండీలో వేసిన కానుకలను మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో పోలీస్ బందోబస్తు నడుమ ఎండోమెంట్ అధికారులు అనిల్ కుమార్, నాగేశ్వర్ రావు, మహిపాల్, జాతర కమిటీ సభ్యులు లెక్కించారు. జాతర ఆదాయం రూ. 7 లక్షల 80 వేల 400 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు ప్రకటించారు. కాగా జాతర వేలం పాటలో వచ్చిన డబ్బులు, ఖర్చుల వివరాలలో జాతర నిర్వాహన కమిటీ సభ్యులలో గొడవ జరుగగా..లెక్కించిన డబ్బులను పోలీస్ స్టేషన్ లో ఉంచుతామని ఎండోమెంట్ అధికారులు జాతర కమిటీ సభ్యులకు తెలిపి..జాతర నిర్వాణ కమిటీ సభ్యులకు తెలియకుండానే జాతర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు ఆ డబ్బులన ఎలా ముట్టచెప్తారని వారు ఎండోమెంట్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. జాతర నిర్వహణ కమిటీ సభ్యులను మభ్యపెట్టి జాతర హుండీల ఆదాయం డబ్బులను వారికి ముట్ట చెప్పాల్సిన అవసరం ఏముందని మండిపడుతున్నారు. అలాగే గత 2 సంవత్సరాల క్రితం జరిగిన జాతర కంట్రిబ్యూషన్ రశీద్ ఇవ్వకపోవడంపై ఎండోమెంట్ అధికారులపై ఇక్కడ చర్చకు దారితీస్తుంది. అలాగే జాతర నిర్వహణ కమిటీ ఏర్పాటుపై కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ ఆ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు డబ్బులు ఎలా ముట్ట చెబుతారని..ఇట్టి విషయంలో ఎండోమెంట్ అధికారులపై కోర్టును ఆశ్రయించనున్నట్లు జాతర కమిటీ డైరెక్టర్లు చదువు అన్నారెడ్డి, పులి వెంకట్ రెడ్డి, అంబరగొండ శ్రీను, దండవేణి రాజీరు, వెంకటేష్ లు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

## మల్కాజిగిరి లోక్ సభ నియోజక వర్గంలో బిఆర్ఎస్‌దే విజయం



* భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మి రెడ్డి
* గెలుపు తథ్యం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, మార్చి 19, (ప్రజాజ్యోతి):** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి లో లో బిఆర్ఎస్ దే ఘన విజయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నేరేడ్ మేట్ డివిజన్ పరిధిలోని సరస్వతి ఫంక్షన్ హల్ లో బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు రావుల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ ఎన్నికల్లో అధిష్టానం నిర్ణయించిన బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని కేసీఆర్ కు బహుమానం ఇద్దామన్నారు.మల్కాజిగిరిలో బీఆర్ ఎస్ గెలుపు ద్వారా కారు సత్తా చాటి చెబుదామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మిరెడ్డిని అత్య ధిక మెజారిటీతో గెలిపిం చాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. బీఆర్ ఎస్ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థి రాగిడి లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ.. తెలంగా ణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే సీఆర్, కేటీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి రావ డం తథ్యమని చెప్పారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో మల్కాజిగిరి తో పాటు అత్యధిక నియోజక వర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలవబోతు న్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, అల్వాల్ కార్పొ రేటర్ చింతల శాంతి శ్రీని వాస్ రెడ్డి, కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్ గౌడ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ ఏ.కే. మురగేష్ , మాజీ కార్పొరే టర్లు, జగదీష్ గౌడ్, ఆకు ల నర్సింగరావు, సీనియ ర్ రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, వీరేశం యాదవ్, భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, అమీన్, వెంకన్న, జీ కె హనుమంతు రావు, మధుసుధన్ రెడ్డి, కరం చంద్, ఢిల్లీ పరమేష్, డొలి రమేష్, లడ్డు, నరేం దర్ రెడ్డి, ఇబ్రహీం, దుం బాల సత్తయ్య, తులసీ సురేష్,చిన్నా యాదవ్, శివ కుమార్, చిందం శ్రీనివాస్, శ్రీని వాస్ గౌడ్, సతీష్, నేమూరి శ్రీధర్, బైరు అనిల్, చంద్రమౌళి, గౌలీకర్ శైలేం ధర్, గౌలీకర్ దినేష్ కుమా ర్, వీఎన్.రాజు, ఉపేంద ర్, ఆతిక్, ఫరీద్, ప్రభా కర్, నర్సింగ్ రావు, అరుణ్, వాసు, ఉద్యమకారులు, నాయకులు, కార్య కర్తలు ,మహిళలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిమెంట్ బెంచీల బహుకరణ

**శాయంపేట మార్చి 19 ప్రజా జ్యోతి :**మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలకు స్థానిక మాజీ సర్పంచ్ కందగట్ల రవి తన తండ్రి కందగట్ల సమ్మయ్య స్మారకార్థం 12వేల విలువ కలిగిన 4 సిమెంట్ బెంచీలను మంగళవారం బహుకరించారు. పాఠశాలలో ప్రతినెల రెండవ ఆదివారం పేరెంట్స్ విజిటింగ్ సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూర్చోవడానికి పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానిక ప్రిన్సిపాల్ మోతే రాజ్ కుమార్ సిమెంట్ బెంచీల విషయమై మాజీ సర్పంచ్ కందగట్ల రవి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన రవి తన తండ్రి స్మారకార్థంగా బెంచీలను పాఠశాలకు బహుకరించారు. మాజీ సర్పంచ్ రవికి ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, వల్పదాసు సదాశివుడు, గాజుల రవి, కొత్తపల్లి రవి పాల్గొన్నారు.

## జాతర నిధులతో అభివృద్ధి పనులు చేయాలి

* జాతర ప్రాంగణం చుట్టూ ఉన్న వాగులకు ఇరువైపులా తెట్టేల నిర్మాణంతో పాటు..మెట్లను ఏర్పాటు చేయాలి

**మొగుళ్లపల్లి, మార్చి 19(ప్రజాజ్యోతి):** ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన గల పెద్దవాగు ఒడ్డున మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాలు ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరిగాయి. కొంగుబంగారమై కోరిన కోర్కెలను తీర్చే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు విచ్చేసిన భక్తులు మొక్కుకున్న మొక్కులను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా 9 హుండీలను ఏర్పాటు చేశారు. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల హుండీల లెక్కింపు జాప్యం అయింది. కాగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయం నందు పోలీస్ బందోబస్తు నడుమ, తహసిల్దార్ మరియు ఎండోమెంట్ అధికారుల సమక్షంలో హుండీలను లెక్కించారు. కాగా జాతర ఆదాయం రూ. 7 లక్షల 80 వేల 400 రూపాయలు వచ్చింది. జాతర సమయంలో వచ్చిన ఖర్చులు పోను మిగిలిన సొమ్మును జాతర ప్రాంగణ అభివృద్ధికి వినియోగించాలని భక్తులు ఈ సందర్భంగా కోరుతున్నారు. ముల్కలపల్లి-మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన పెద్దవాగు ఒడ్డున ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జాతరకు భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలకు చెందిన భక్తులు అనునిత్యం వస్తుంటారు. అక్కడ ఎలాంటి సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల భక్తుల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. శాశ్వతమైన స్నానాల ఘట్టాలు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయకపోవడం పట్ల వివిధ గ్రామాల నుంచి వచ్చే మహిళలు అసౌకర్యానికి గురి అవుతున్నారు. కాగా జాతరకు వచ్చిన నిధులనుంచి నిత్యం వచ్చే భక్తుల సౌకర్యార్థం సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మొగుళ్ళపల్లి మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఎండోమెంట్ అధికారులు, పూజారులు వారి ఖర్చులు పోగా మిగిలిన సొమ్ముతో జాతర ప్రాంగణం చుట్టూ ఉన్న వాగులకు ఇరువైపులా తెట్టెలను నిర్మించి..మెట్లను ఏర్పాటు చేసే చర్యలకు జాతర నిధులు వినియోగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ఐ మహేందర్ కుమార్ యాదవును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం,మార్చి 19.(ప్రజాజ్యోతి):** మహాముత్తారం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహేందర్ కుమార్ యాదవును మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, మహా ముత్తారం మండల ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్

**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 19,** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని సీఐ మల్లేష్ యాదవ్ అన్నారు. రాబోయే ఎన్నికల దృశ్య ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగళవారం చిట్యాల సర్కిల్లోని టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల్లోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ పై జైలుకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# ఎన్నికలు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలి -ఆర్డీవో శ్రీనివాసరావు

## 21మంది నోడల్ అధికారుల నియామకం

మిర్యాలగూడ, మార్చి 19, ( ప్రజా జ్యోతి ): రాబోయే పార్లమెంట్ ఎన్నికలను అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గం లో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్లో 21 మంది నోడల్ ఆఫీసర్లను నియామకం చేసినట్టు తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణకేంద్రాల నిర్వహణ,ఈవీఎంలు,స్ట్రాంగ్ రూమ్,మ్యాన్ పవర్,హెల్ప్ లైన్,వసతి సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు ఇలా పలు రకాల బాధ్యతలను ఒక్కో నోడల్ అధికారి నిర్వహించనున్నారు అని తెలిపారు. అప్పగించిన బాధ్యతలను నోడల్ అధికారులు శ్రద్ధతో పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మండల పరిధిలో ఎంపీడీవోలు, మున్సిపల్ పరిధిలో కమిషనర్ ఎన్సిసి టీమ్ లను నిర్వహిస్తారని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను పర్యవేక్షిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో ఒక ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లు పనిచేస్తున్నాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగానే మరో రెండు టీంలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. దశలవారీగా సెక్టోరియల్ ఆఫీసర్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు, బూత్



లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం లో 2,30,334 మంది ఓటర్లు ఉండగా వారికోసం 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఈ ఎన్నికల్లో దామరచర్ల మండల కేంద్రంలో మరో పోలింగ్ కేంద్రాన్ని అదనంగా పెంచడంతో మొత్తం 264 పోలింగ్ కేంద్రాలు ఉంటాయని తెలిపారు. అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అధికారులందరూ ఎన్నికల నిర్వహణ అంకితభావంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ ఎన్. హరిబాబు, శ్రీనివాస్ శర్మ, డి ఏ ఓ లక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తాహాసిల్దార్లు కల్పన, ఎస్ ఏ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నా ఇంటిని కూల్చేందుకు అధికారులను పంపింది నిజం కాదా

అనంతగిరి మార్చి 19(ప్రజా జ్యోతి) ఒత్తిడి తేలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా...? నా ఇంటిని కూల్చేందుకు అధికారులను పంపింది నిజం కాదా అని కాంగ్రెస్ నాయకులను సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ప్రశ్నించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని కూల్చేందుకు సహకరిస్తున్న.. కావాలనే నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంగళవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఇంటిని కూల్చేందుకు సహకరిస్తున్నప్పటికీ, కావాలని ఆర్ఓడబ్ల్యూ మార్కింగ్ పెట్టిన దానిని కాదని ఇల్లు మొత్తం కూల్చేందుకు అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారని ఈ విషయమై నేను ఎక్కడ ప్రమాణం చేసేందుకైనా సిద్ధమని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై ఏటువంటి ఆరోపణలు చేయ లేదని గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు కావాలని తన పై బురద చల్లేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ఇది కేవలం నాపై వ్యక్తిగత కక్షతో నాయకులు గొడవ పడుతున్నారని అన్నారు. గ్రామంలో మార్కింగ్ పెట్టిన ఇండ్లు ఉన్నాయని వాటిని కుల్చమని నేను ఎక్కడా చెప్పడం లేదని, కానీ కేవలం నా ఇంటిని కూల్చేందుకు అధికార యంత్రాంగం మొత్తం రావడమే విడ్డూరంగా ఉ ందన్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి లేకుండానే అధికార యంత్రాంగం మొత్తం వస్తుందా అని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వ్యతిరేకించనని, ఎప్పటికీ అధికారులకే సహకరించేందుకు నేను సిద్ధం అన్నారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నేను అధికారులపై వాదనకు దిగానని, అది నా నైజం అంటూ మాట్లాడుతున్న నాయకులకు ఆరోజు ఆ కార్యక్రమములో జరిగిన విషయం తెలియదా, ఒక గ్రామ సర్పంచిగా నేను కొనసాగుతున్న తరుణంలో గ్రామంలో ప్రభుత్వ కార్యక్రమం గ్రామ ప్రథమ పౌరుడు ఆధ్వర్యంలో జరుగుతుందా? ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరుగుతుందో చెప్పాలన్నారు. ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వకపోవడంపై



ఆరోజు నేను ప్రశ్నించానని అది ఓర్వలేక నాపై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు మా పార్టీ తరపున ఎక్కడైనా ఎప్పుడైనా నేను సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ మార్చి 19(ప్రజాజ్యోతి): ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్,




జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంటు ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా "క్రమబద్ధమైన ఓటరు విద్య" పై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మే నెలలోదేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికలు దృష్ట్యా, ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకోనే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సరైన నాయకుడిని ఎన్నుకుంటే మన భవిష్యత్తుతో పాటు, పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. సమాజానికి ఉపయోగపడే



పాలసీలను తీసుకురాగలిగే వారు సమాజానికి కావాలని, అలాంటి వారికి ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. నల్గొండ జిల్లాలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉ న్నారని ఈ ప్రభావం ఎన్నికలలో సైతం కనిపించాలని, అందువల్ల మహిళలందరు తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళల్లో ఓటరు అవగాహన పై చైతన్యం తీసుకువచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టినట్లు తెలిస్తే తక్షణమే సి -విజిల్ లేదా 1950 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికలలో ప్రతి ఓటు ముఖ్యమైనదని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి తదితరులు మాట్లాడారు..... ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శారద తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు

నార్కట్ పల్లి మార్చి 19( ప్రజా జ్యోతి) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బుర్ర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు నాయకులు వంద మంది కార్యకర్తలు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మేడ బోయిన



శీను ఆధ్వర్యంలో వడ్డగోని రామలింగం, నోముల రాజు, రాగిరి శివశంకర్, మేడ బోయిన శేఖర్, బుల్లెట్ రామలింగం, నీలం శివరాం, జామండ్ల నవీన్ రెడ్డి, కంచర్ల నవీన్, శేపూర్ రాజు, పానుగుల శివకుమార్ చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, మండల అధ్యక్షులు కొరివి శంకర్, యువ మోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు మునుకుంట్ల గణేష్, తరల శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు, చలమల సత్తిరెడ్డి, లింగాల వీరయ్య, మల్ల పోయిన రమేష్, అక్కెనపల్లి సత్తయ్య, భావనపల్లి ఉపేందర్, పాలకూరిరమేష్, ఏర్పుల పరమేష్, అంతటి రవి, మిడిదొడ్డి లింగస్వామి, కావటి సత్తయ్య, ఫంగ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్**


సంస్థాన్ నారాయణపురం,మార్చి 19, (ప్రజాజ్యోతి) : గత బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ ఎం కృష్ణకు రాచకొండ రైతుల ఆధ్వర్యంలో



జక్కలి ఐలయ్య యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా రాచకొండ లోని 273, 192 సర్వే నెంబర్ల లోని భూములను రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఈ సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను, పహనీలను మంజూరు చేసింది అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రైతులకు పాస్ పుస్తకాలను ఇవ్వలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో రద్దు చేసిన పాస్ పుస్తకాలు ఇవ్వాలని అనేక పర్యాయాలు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగారని తెలిపారు. ధరణి లో జరిగిన లోపాలను ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిశీలిస్తున్నందున రాచకొండ లోని భూముల విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించి పాసుపుస్తకాలను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, రైతులు నల్లబోతు మారయ్య, నరసింహ, యాదయ్య, ఎట్టయ్య, భాష, శ్రీను, పాండయ్య, అంజయ్య, దానయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను పట్టించుకోని చైర్మన్:

తిరుమలగిరి మార్చి19 (ప్రజాజ్యోతి) మున్సిపాలిటీ చైర్మన్ గా పోతరాజు రజిని నాలుగు సంవత్సరాల పాటు పదవిలో ఉండి ఒక్క రోజు దళితులను పట్టించుకోలేదని ప్రెస్ మీడియా. తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య అన్నారు. దళిత బంధు పైన విచారణ జరిపించాలని అంటున్న చైర్మన్ రజిని విచారణ జరిపితే ఎవరు దొంగలో బయటపడతారని దానికి మేము కూడా విచారణ కోరుతామని అది తప్పకుండా జరిపించాల్సిందేనని మేము డిమాండ్ చేస్తున్నాము. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసింది చైర్మన్ రజిని కాదా ఈ విషయం తిరుమలగిరి మున్సిపాలిటీలోని ప్రజలందరికీ తెలుసునన్నారు. సూర్యాపేట రోడ్డులో ఇండ్ల నిర్మాణాలకు అక్రమంగా అనుమతులు ఇస్తున్నారని గగ్గోలు పెట్టిన చైర్మన్ రజిని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వద్దకు వెళ్ళి ఆయనతో చేతులు కలిపి%శీ%ది ఎందుకు అంటే తాను దళిత బందులో చేసిన మోసాలను బయటపెట్టి దళితబందులో చేసిన మోసాలను అవినీతిపరురాలిగా ముద్ర వేస్తారని భయంతోనే ఆయన చెంత చేరాలని అన్నారు. గాదరి కిషోర్ కుమార్ విమర్శించి మళ్ళీ ఆయన చెంతకు చేరి%శీ%ది. స్థాయి మరిచి ఎమ్మెల్యే మందుల సామేలు ను విమర్శించడం విడ్డూరంగా ఉ ందన్నారు. దొంగతనం చేసిన దొంగే దొంగ అన్నట్లు ఉ ందన్నారు. రజిని మళ్లీ కౌన్సిలర్ గా గెలువలేని స్థాయి అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు ప్రజల మనిషి ఆయనను విమర్శించడం తగదన్నారు.



# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్ మార్చి19 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జెల్ల భావన బుషి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డి మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని పంపించారు.రాజీవ్ ట్రస్ట్ చైర్మన్ రావుల మాధవరెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని రాజీవ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. కాయ్యుమ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నల్ల నరసింహా లు మంగళవారం జెల్లా భవన బుషి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎ. కాయ్యుమ్,నల్ల నరసింహా లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం జెల్ల భావన బుషి అంకిత భావంతో సేవలు అందించాడని, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తనుోల్పోయిదన్నారు.కాంగ్రెస్ పార్టీకి భావన బుషి లేని లోటు తీరనిదన్నారు.భావన బుషి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ వెంకటేషం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, సురుకంటి మోహన్ రెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి,పొట్టబత్తిని వాసుదేవ్, గడ్డం అశోక్, నామని భాస్కర్,కొలను మధుసూదన్,పొట్టబత్తిని పురుషోత్తం, ఎర్రగుంట సర్వయ్య, ఎర్రగుంట బాబు,ఎర్ర గుంట కిరణ్, ఉబ్బు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**ప్రతిష్ట మహోత్సవ వేడుకలకు మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది .. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల**

కోదాడ టౌన్ మార్చి 19( ప్రజా జ్యోతి) కోదాడ పట్టణంలో వైభవంగా జరిగే కోదండ రామస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిగే విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు కోదాడ మున్సిపల్ పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు ఇస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. మంగళవారం కోదాడ నాగు బండి రామ్మూర్తి నగర్ లో యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో పట్టణంలోని అన్ని ఆలయాలకు పునర్ వైభవం తెస్తామన్నారు. బుధవారం జరిగే మహా అన్నదాన కార్యక్రమానికి తమ సిబ్బంది సహకారాలు ఉ ంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగ బండి రంగా ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ షాక్ తో గేదె దూడ మృతి

సంస్థాన్ నారాయణపురం, మార్చి 19, (ప్రజాజ్యోతి) : విద్యుత్ షాక్ తో గేదె దూడ మృతి చెందిన ఘటన సంస్థ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సంఘటన వివరాలు



బాధితుడు ఎల్లయ్య తెలిపిన ప్రకారం గేదె దూడను రోజువారి ప్రకారమే గ్రామానికి దగ్గరలోని వ్యవసాయ భూములు కట్టి వేసినట్టు తెలిపారు. తెల్లవారుజామున పక్కనే ఉన్న స్తంభం నుంచి కరెంటు షార్ట్ సర్క్యూట్ కావడంతో గేదె దూడకు షాకు తగిలి మృతి చెందింది అన్నారు. చనిపోయిన గేదె దూడ వలన తనకు ఆర్థికంగా నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం నుంచి తనను ఆదుకోవాలని ఎల్లయ్య కోరారు.

# పదవ తరగతి పరీక్షలు రెండవ రోజు ప్రశాంతం

మోతె మార్చి 19 ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు మంగళవారం నాడు రెండో రోజు జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆయా సెంటర్ల చీఫ్ సూపరిడెంట్ లు డిపార్ట్మెంట్



అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరి బా గాంధీ విద్యాలయం లోని 108 మంది విద్యార్థులు హాజరై అయినట్లు అన్నారు.ఈ సెంటర్ తో పాటు మామిళ్ళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్లలో 83మంది గాను 82 మంది హాజరై ఒకరు ఆప్సెంట్ అయినట్లు రెండు సెంటర్ల చీఫ్ లు శ్రీనివాస్, సూర్యనారాయణ అన్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను శూన్యంగా పరిశీలించిన లోపలికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు.

# మాజీ ఎంపిటిసి సభ్యురాలిని పరామర్శించిన మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్

చిట్యాల మార్చి 19(ప్రజాజ్యోతి): అనారోగ్యంతో భాద పడుతున్న నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం



పెద్దకాపార్తి మాజి ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల కళావతి నీ మాజీ ఎంపి, బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితీ నీ అడిగి తెలుసుకున్నారు.వైద్య పరంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.. ఆయన వెంట బిజెపి నాయకులు కూనురు సంజయ్ దాస్ గౌడ్, పొట్లపల్లి నరసింహ, కాట%శీ% సందీప్, హరీష్, గుండాల నరేష్,మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

చిట్యాల మార్చి 19(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం పెద్దకాపర్తి లో జరుగుతున్న స్వామి జాతరలో భాగంగా మంగళవారం జరిగిన కళ్యాణోత్సవం కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ, బిజెపి భువనగిరి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రానున్నది కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ అని..... ప్రజలందరూ మరొకసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పెద్దకాపార్తి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల కళావతి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, మండల కన్వీనర్ పొట్లపల్లి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు పొట్లపల్లి చంద్రయ్య, పొట్ల పల్లి సుభాష్, వడ్డేపల్లి మురళి, చిలువేరు నరసింహ, మర్రి హరీష్ రెడ్డి. కాటం సందీప్, బూత్ అధ్యక్షులు మర్రి వెంకట్ రెడ్డి మోర రధనంజయ, వార్డు మెంబర్ తిరుమలేష్, లింగస్వామి యువ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నవచరిత్రను సృష్టించనున్న వ్లాదిమిర్ పుతిన్

## – జెజెసీపీ బాబూరావు రీసెర్చ్ స్కాలర్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. రష్యాలో మార్చి 15 నుంచి 17 వరకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 87 శాతం ఓట్లతో మరోసారి అధ్యక్షుడుగా ఎన్నిక కావడం చారిత్రాత్మకం. ప్రపంచం అంతా వ్లాదిమిర్ పుతిన్ ని 'నియంత' అని కోడై కుసిననూ కూడా ఆయన మరోసారి ఘనవిజయం సాధించడం అద్వీతీయం అని చెప్పవచ్చు. నిజానికి వ్లాదిమిర్ పుతిన్ ని ప్రపంచం నియంతగా భావించిననూ 'అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని నిలువరించే ధీరుడు'గా పేర్కొనడంలో ఏమాత్రం సందేహం లేదు. వ్లాదిమిర్ పుతిన్ 2018 లో సాధించిన 76.7% ఓట్లను మించి ఈసారి ఓట్లను సాధించడం గమనార్హం. ఒక రకంగా ఉక్రెయిన్ పై మూడవ సంవత్సరంలోకి ప్రవేశించిన రష్యా యుద్ధానికి ప్రజామోదం లభించినట్లుగా భావించవచ్చు.

**వ్లాదిమిర్ పుతిన్**

అభ్యర్థిత్వానికి ఏడు కోట్ల 50 లక్షలకు పైగా ఓటర్లు మద్దతు పలకడం విశేషం. వ్లాదిమిర్ పుతిన్ సమీప ప్రత్యర్థి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.31% ఓట్లను గెలుచుకున్ననూ ఈ ఓట్లకు పెద్దగా ప్రాధాన్యం ఏమి లేదు. సోవియట్ యూనియన్ లోనూ మరియు తూర్పు యూరప్ లోనూ సోషలిజం పతనం తర్వాత లాటిన్ అమెరికా సహా అనేక దేశాలలో సోషలిస్ట్ ప్రభుత్వాలు కొలువుదీరుతూనే ఉన్ననూ రష్యాలో నానాటికి అక్కడ కమ్యూనిస్ట్ పార్టీ ఓట్లు దిగజారుతుండడం విచారకరం. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్ట్ మరియు కమ్యూనిస్ట్ యేతరులు పుతిన్ విజయంపై ప్రశంసలు వెలువెత్తిస్తుంటే అమెరికా మాత్రం రష్యా ఎన్నికలను 'అప్రజాస్వామ్య ఎన్నికలు' అని ప్రకటించడం అసహేతుకమే అవుతుంది. రష్యాలో జరిగిన తాజా ఎన్నికతో 2030 వరకు వ్లాదిమిర్ పుతిన్ అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. వ్లాదిమిర్ పుతిన్ 2000 నుంచి 2008 వరకూ అధ్యక్షుడిగానూ, 2008 నుంచి 2012 వరకూ ప్రధానిగాను మరియు 2012 నుంచి నేటి వరకు అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. వ్లాదిమిర్ పుతిన్ 2020లో రూపొందించిన రాజ్యాంగ మార్పుల ప్రకారం 2036 వరకు అధికారంలో కొనసాగేందుకు అవకాశం ఉంది. ఏది ఏమైననూ ఈ 2029 నాటికి పుతిన్ పదవీకాలం సోవియట్ యూనియన్‌ను నిరంతరాయంగా 29 సంవత్సరాలు పాలించిన జోసెఫ్ స్టాలిన్‌ను అధిగమించి 200 ఏళ్లలో రష్యాలో ఎక్కువ కాలం పనిచేసిన అధినేత గాను వ్లాదిమిర్ పుతిన్ నవచరిత్రను సృష్టించనున్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాలి

## – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. ప్రశాంత వాతావరణం లో పగడ్బందీగా పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , విద్యాశాఖ కమిషనర్ దేవసేన 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో మంగళవారం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సెల్ కాన్ఫరెన్స్ లో రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారని తెలిపారు. 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు జరపాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి లీకేజీలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల నుంచి తొలగించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదవుతాయన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్షలు జరపాలని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సెల్ కాన్ఫరెన్స్లో డీఈఓ రాజు , సహాయ కమిషనర్ ఎన్. లింగం, అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ని అప్పగించిన ఎస్సై



నిజాంసాగర్ మార్చి 19 ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని హసన్ పల్లి గ్రామానికి చెందిన కోరడి బీరయ్య గత నెల రోజుల క్రితం తను వినియోగిస్తున్న వివో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఐఎంఈఐ నంబర్ సహాయంతో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను కనుగొని మంగళవారం బాధితుడికి ఎస్సై సుధాకర్ అప్పగించారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని వెతికి పట్టుకొని అప్పగించినందుకు పోలీసు సిబ్బందికి బాధితుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నాడు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులను 100% పూర్తి చేయాలి

## – డిఎల్‌పిఓ సాయిబాబా



రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 19 : గ్రామాలను అభివృద్ధి చెందాలంటే ఇంటి పన్నులు 100% పూర్తి చేయాలని డి.ఎల్.పి.ఓ సాయిబాబా సూచించారు. మంగళవారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని, వాటితో గ్రామ అభివృద్ధికి నిధులను ఖర్చు చేయాలన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసేందుకు గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. పంచాయతీకి సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ గౌస్ ఉద్దీన్ పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, రాఘవేందర్, శ్రీకాంత్ ,సాయిలు, నవీన్, సుమన్, సునీల్, రాజు, రాణి, రజని, గౌతమి, అమ్రీన్, శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

# బెల్టుషాపులపై దాడి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 19 : అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యం బెల్టుషాపులపై దాడి చేసినట్లు ఎస్సై ఈ.సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండలంలోని కల్యపూర్ గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న దానిపై దాడి చేసి మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు బెల్ట్ షాప్ పై దాడి చేయగా 25 బాటిలను స్వాధీనం చేసుకొని గాండ్ల కృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా మద్యాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# ప్రజాహితమే ధ్యేయంగా విలేకరులు వార్తలు రాయాలి

## – కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. ప్రజాహితమే ధ్యేయంగా విలేకరులు వార్తలు రాయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. మంగళవారం తన ఛాంబర్లో తెలంగాణా జర్నలిస్ట్స్ యూనియన్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోణంలో ఆలోచించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు చిన్నంగారి మహేష్ గౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్, కార్యదర్శులు ప్రసాద్, సంతోష్ కుమార్, సభ్యులు ప్రశాంత్, రాజేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ఆకస్మితంగా తనిఖీ చేసిన డీఆర్‌డీఓ చందర్ నాయక్



రాజంపేట మార్చి 19(ప్రజాజ్యోతి): రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతిలో ఉపాధి హామీ పనిలో భాగంగా జరుగుతున్న ఫార్మేషన్ రోడ్డు పనిని మంగళవారం డి ఆర్ డి ఓ చందర్ నాయక్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి అక్కడ జరుగుతున్న పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ వారి కూలి 272/-రూపాయలు వచ్చే విధంగా పనిచేయాల్సిందిగా కూలీలకు సూచించారు. రోడ్డు పని చూసి సంతోషం వ్యక్తపరిచారు. ప్రతి గ్రామపంచాయతీలో 100 మందికి తగ్గకుండా ఉపాధి కూలీలు వచ్చే విధంగా చూడాలని, ప్రణాళిక ప్రకారం పనులను చూపించాల్సిందిగా ఎంపీడీవో కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశం, ఏపీవో వినోద్, ఈసీ, టి ఏ లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మనీ మేనేజ్మెంట్ అంశాలపై బహుమతులు అందజేత



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. సంవత్సరానికి కామారెడ్డి జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మనీ మేనేజ్మెంట్ అంశాలకు సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం నినాదాలు రాయడం వంటి అంశాలలో అడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని జి. రక్షిత, ఎనిమిదవ తరగతికి చెందిన శృతిక మొదటి స్థానాలను పొందారు. మంగళవారం జరిగిన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులకు బహుమతులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అందించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోరు మోటార్ బోర్డులో చెలరేగిన మంటలు

## – తప్పిన పెను ప్రమాదం

## – పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

రుద్రూర్, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన పెను ప్రమాదం తప్పింది.. రుద్రూర్ మండల కేంద్రంలోని 11వ వార్డు కర్రొల్ల గల్లీలో ఇనుప విద్యుత్ స్తంబానికి స్పార్క్ రావడం వలన ఇనుప స్తంభానికి ఉన్న బోరు మోటర్ బాక్స్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బోరు మోటారు బాక్స్ పూర్తిగా కాలిపోయింది. దింతో కాలనీవాసులు అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. విద్యుత్ స్తంభం ప్రక్కనే ఇల్లు ఉన్నాయని, తృటిలో పెను ప్రమాదం తప్పిందని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పాత ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయవలసి ఉన్నప్పటికీ అవేమి పట్టనట్లుగా విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పాత ఇనుప స్తంభాలను తొలగించే నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# నూతన ఎస్సైను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



రుద్రూర్, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి. అప్పారావును మంగళవారం మండల బీఆర్ ఎస్ నాయకులు మార్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజీ గంగారాం, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, విండో చైర్మన్ బద్దం సంజీవ్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 19. కామారెడ్డి జిల్లా దేవునిపల్లి గ్రామంలో ఈ నెల 8న కమ్మరి దత్తాద్రికి చెందిన కార్పెంటర్ దుకాణం అగ్ని ప్రమాదంలో కాలిపోయిన విషయం పాఠకులకు విధితమే. మానవతా దృక్పథంతో ఆలోచించి బాధితునికి మంగళవారం దేవునిపల్లి మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్ రావు తన వంతు సాయంగా రూ.15,000/- చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రాములు, మురళి, లక్ష్మీపతి, బాలరాజు, కాంతం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమం




రుద్రూర్, మార్చ్ 19 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలో గల శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు రాము శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వరకు ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ అధ్యక్షులు వీరేష్ సెట్ తెలిపారు. మంగళవారం సాయంత్రం తిరుమల తిరుమపతి దేవస్థానం వారిచే భగవద్గీత ప్రవచనం ఉంటుందన్నారు. రెండవ రోజు కుంకుమార్చన, శ్రీ రామాయణ ప్రవచనం, చివరి రోజు హెూమము, అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాము శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు గెంటిల సాయిలు, కర్క అశోక్, దర్జీ గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతిలేని తవ్వకాలు!

## అనుమతులు ఒక చోట తవ్వకాలు మరో చోట

- జరిమానా రాసి ఊరుకున్న అధికారులు – ఫైన్ కట్టకుండా యథేచ్ఛగా అక్రమ దందా
- అక్రమార్కుల్లో మాజీ ఎమ్మెల్యే బావమరిది – చోద్యం చూస్తున్న అధికారులు
- అధికారుల తీరుపైనా అనుమానాలు – అదృశ్యమవుతున్న ప్రకృతి వనరులు





మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 19 పచ్చదనంతో కళకళలాడాల్సిన గుట్టలు కనుమరుగవుతున్నాయి. అనుమతులు ఒక చోట తీసుకుని తవ్వకాలు మరో చోట చేపడుతూ అటవీ సంపదను కొల్లగొడుతున్నారు. అక్రమంగా మొరం తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. భూమి లేని నిరుపేదలకు ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములను పంపిణీ చేసింది. అయితే కొన్నిచోట్ల సాగుకు యోగ్యమైనవి కాని మరికొన్ని చోట్ల సాగుకు పనికిరాని గుట్టలతో కూడిన భూమిని పంపిణీ చేశారు. మండలంలోని సింగంపల్లి శివారులో సర్వే నంబర్ 51/2 ప్రభుత్వ భూమిలో అక్రమ మొరం దందా యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జేసీబీతో మొరం తవ్వకాలు చేపట్టి టిప్పర్లతో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూముల నుంచి కానీ అటవీ ప్రాంతాల నుంచి కానీ చెరువుల నుంచి మొరం తీయాలంటే తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. అనుమతులు ఉన్న చోట కాకుండా మరో చోట తవ్వకాలు జరుపుతున్నారు. భూముల చదును పేరుతో అక్రమంగా మొరం తవ్వుతూ గుట్టల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారు. అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. మొరం తవ్వకాలతో అడవుల కళ తప్పడంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఏం జరుగుతోందిరియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోగా,ఎక్కడ పడితే అక్కడ వెంచర్లు వెలిశాయి. నిజామాబాద్ నగరంతోపాటు పరిసర గ్రామాల్లో వెలసిన వెంచర్లకు,గృహ నిర్మాణలకు మొరం అవసరం కావడంతో సింగంపల్లి ప్రభుత్వ భూమిపై వ్యాపారుల కన్ను పడింది. ప్రభుత్వ భూమిని తోడేస్తూ మొరం తవ్వకాలు చేస్తుండటంతో రాబోయే రోజుల్లో గుట్ట కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది. అక్రమ వ్యాపారులు జేసీబీ యంత్రాలతో పగలు, రాత్రి వేళల్లో గుట్ట మొరం మట్టిని తోడేస్తూ టిప్పర్ల ద్వారా వెంచర్లకు,గృహ నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క టిప్పరు లోడ్ మొరం మట్టికి రూ.2500 నుంచి రూ.3000 వరకు,దూరం ఎక్కువైతే అదనంగా మరో రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు. లక్షల రూపాయల్లో అక్రమార్జన చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గుట్టని తోడేస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే బామ్మర్ది,మాజీ సర్పంచ్ భర్తతోపాటు ఓ కల్లుబట్టి ముస్తేదార్ ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేసి పట్టుకోగా వే బిల్లులు ఉన్నాయంటూ వదిలేయడం గమనార్హం. ఒకే వే బిల్లును రోజంతా ఉపయోగిస్తున్నారు. ఫైన్ వేసినా కట్టని వైనంఅనుమతులు ఒక చోట తవ్వకాలు మరోచోట జరిపినందుకు గాను మరియు పేలుడు పదార్థాలు ఉపయోగించినందుకు గనుల శాఖ అధికారులు 89,22,900 రూపాయలు జరిమానా విధించినా కట్టకుండా తప్పించుకుతిరుగుతున్నాడు ఓ మాజీ సర్పంచ్ భర్త. ఫైన్ కట్టకుండా మళ్ళీ అదే వ్యక్తి దర్జాగా మొరం దందా చేయడం గమనార్హం. అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. నిబంధనలు బేఖాతరుఒక చోట అనుమతులు తీసుకొని మరో చోట మొరం అక్రమ తవ్వకాలు చేపడుతూ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ గుట్ట భూమిలో మందు పాతర సామగ్రితో గుట్టలను పేల్చుతూ నిబంధనలు బేఖాతరు చేశారు. అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటాంతహశీల్దార్ షబ్బీర్ అసైన్డ్ భూములు, చెరువు శిఖంల నుంచి మొరం తీయడం చట్టరీత్యా నేరం. అక్రమంగా తరలిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం అనుమతులు ఒక చోట తీసుకొని మరోచోట మొరం తవ్వకాలు జరిపితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

# పార్టీ గేట్లు కాదు..ఇచ్చిన హామీ గేట్లు తెరవండి

* జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** సీఎం రేవంత్ రెడ్డి మా పార్టీ గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అంటున్నారు. మొదలు పార్టీ గేట్లు ఎత్తడం కాదు ... ప్రజలకు ఇచ్చిన హామీల గేట్లు తెరవండి..మహాలక్ష్మి పథకం 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్న ఆ.. గేటు ఎత్తండి.. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15,000 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది ముందు ఆ.. గేటు ఎత్తండి టీ.. కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామన్నారు ముందు ఆ గేట్లు ఎత్తండి. అర్హులైన ప్రతి ఒక్కరికి నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. ముందు ఆ గేటు ఎత్తండి. వరికి రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ మాటలు వద్దు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, రైతులకు ఒకే సారి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పినారు. ముందు ఆ గేటు ఎత్తండి ఉద్యోగులకు డీఏ లేదు. నిరుద్యోగ భృతి లేదు ముందు ఆ.. గేట్లు ఎత్తండి కేసీఆర్ పాలనలో పచ్చని పంట పొలాలు ఉంటే, కాంగ్రెస్ పాలనలో పంటలకు మంటలు. ప్రతిపక్షంలో ఉన్ననాడు ఎవరైనా రాజీనామా చేయకుండా పార్టీ మారితే రాళ్లతో కొట్టి చంపండి అని ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలి ...?అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని అన్నారు. అకాల వర్షంలో నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించాలని కోరారు.గత రెండు రోజులుగా తెలంగాణలో అకాల వర్షాలు కురిసాయి. దీంతో జిల్లాల్లో రైతుల చేతకొచ్చే పంటలను కోల్పోయారు.లక్షల్లో నష్టం వాటిల్లింది. ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులకు అకాల వర్షం తీవ్ర నష్టం చేకూర్చింది. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. ఈరోజు నాపై మరియు సంగారెడ్డి జిల్లా మా పార్టీ సహచర శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము అని ఒక మీడియా ఛానల్లో తప్పుడు కథనం ప్రచురించారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసిన బి.ఆర్ .ఎస్ పార్టీ కార్యకర్తలు వాటిని నమ్మకండి మేము ఈరోజు ఏ హోటల్లో సమావేశం నిర్వహించలేదు సంగారెడ్డి శాసనసభ్యులు గారి క్యాంప్ ఆఫీసులో మాత్రమే ఉన్నాము పత్రిక మిత్రులకు నమస్కారం మీరు వంద సార్లు రాయండి నేను పార్టీ వీడే ప్రస్కతే లేదు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కొనసాగుతానని అని అన్నారు.

# సీఐటీయూ జహీరాబాద్ ఏరియా విస్తృత సమావేశం



* మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం

**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కొత్త కనీస వేతనాల జిఓ లతో కార్మికులకు అన్యాయం.జిఓ లు సవరిస్తే వేతనాలు పెరగాలి, కానీ అలా పెరగడం లేదు.కనీస వేతనం 26వేలుగా నిర్ణ యించాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం కనీస వేతనా లను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాత జీవోల స్థానంలో తెచ్చిన కొత్త Goలతో ఒక్క రూపాయి కూడా వేతనం పెరగ కుండా కొత్త జిఓ లు ఇవ్వడం అన్యాయమని, తక్షణమే 26,000 కనీస వేతనాలు వచ్చేలా నిర్ణయిస్తూ కొత్త జీవోలను సవరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. మంగళ వారం సిఐటియూ జహీరాబాద్ ఏరియా విస్తృత సమావేశం శ్రామిక్ భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీరం మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాలపరిమితి ముగిసిన జిఓ ల స్థానంలో నిర్లక్ష్యం వహించగా ఇప్పుడు వచ్చిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జి ఓ లతో కనీసం ఒక్క రూపాయి వేతనం కూడా పెరగకుండా జీవోలు తేవడం అన్యాయమని, తక్షణమే వాటిని సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెచ్చిన జి ఓ లను సవరించి 26 వేలుగా నిర్ణయించు కుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం తన వర్గ స్వరూపాన్ని బయట పెట్టిందని, గత ప్రభుత్వం మాదిరిగానే పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, లక్షలాది కార్మికుల ప్రయోజనాలు కాదని కొంతమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేయడం ఏంటని, తక్షణమే కార్మిక సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ తెచ్చిందని,వీటిని రద్దు చేయాలని, జీవోల సవరణకు జరిగే ఆందోళన కార్యక్రమాల్లో సిఐటియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సవరణ జరిగే వరకూ ఆందోళన కార్యక్రమాలు చేయాలని, కనీస వేతనాల క్యాంపెయిన్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, వివిధ యూనియన్ల నాయకులు రాజిరెడ్డి, గణేష్, శోభ, నందమ్మ, యశోదమ్మ, సందీప్ రెడ్డి, నారాయణ, కామయ్యా, ఎలిశా, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీనీ విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

* బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్



**జహీరాబాద్, మార్చ్ 19( ప్రజా జ్యోతి న్యూస్ )** బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లీడర్స్ ఎంఎల్ సీ కవితను అరెస్ట్ చేసి నందుకు నిరసనను తెలిజేశారు. మన సౌమయుడైన ఎమ్మెల్యే మోడీ డౌన్ డౌన్ అని ఒక ప్లకాడ్ తో నిససనను తెలియజేశారు. కానీ మన ఎమ్మెల్యే చెరుకు రైతు కార్మికుల గురుంచి గానీ, పీరమిల్ కంపెనీ వల్ల చనిపోయిన వాల గురుంచి గానీ ఎప్పుడు కూడా ఎందుకు రోడ్డు మీద నిరసన చేయలేదు. జహీరాబాద్ లో మీరు అభివృద్ధి చేయకపోవడం వల్ల మన జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలు నానా బాధలు పడుతుంటే అవేమీ పట్టించుకోకుండా స్కాములు చేసిన మీ అక్కకోసం మాత్రం రోడ్డు మీదికి వచ్చారు. మీ అక్కని అరెస్ట్ చేసి తీసుకెళ్తుంటే జాన్సీ లక్ష్మి భాయ్ లాగా వృధంలో గెలిచినట్టు చాలా గర్వంగా నవ్వుతూ ఈడీ వాళ్ళతో వెళ్లిన మీ అక్కకే లేని బాధ మీకు ఎందుకు వచ్చింది అని జ్యోతి పండాల్ అన్నారు. మీకూ అస్సలు హాస్పిటల్ పేరు పలకడం రాదు సీఎం రిలీఫ్ ఫండ్ అని అనడం రాదు కానీ మీరు మోడీ డౌన్ డౌన్ అని అంటున్నారు. అస్సలు మీకు మోడీ అని పేరు అయిన పలకడం వచ్చా అని జ్యోతి పండాల్ ఏద్దేవ చేశారు. మీరు జహీరాబాద్ ప్రజలకే సరిగా తెలియదు అలాంటిది మీరు మోడీ పేరు తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందని జ్యోతి పండాల్ అన్నారు. అయినా మీ బీఆర్ఎస్ లీడర్స్ అందరూ మీతో సహ నిరసనను తెలియజేస్తున్నటు లేదు మీరు అందరూ చాలా సంతోషంగా నవ్వుతూ ప్లకడ్ లు పట్టుకొని పిక్నిక్ వెళుతున్నట్టు ఉంది. లిక్కర్ స్కాం జరిగింది మన స్టేట్ లో కాదు స్టేట్ అధికారులు ఈ కేసును హ్యాండిల్ చేయడానికి. ఈ స్కాం జరిగింది. సెంట్రల్ లెవెల్ లో కాబ్బట్టి సీబీఐ ఐటీ ఈడీ రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఎందుకంటే ఇది ప్రేవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ కేసు కాబ్బట్టీ. మీ అక్క హవాలా లావాదేవీలు చేశారు అని ఆరోపణలు ఉన్నాయి. కబ్బట్టి ఐటీ సీబీఐ ఈడీ ఈ మూడు సంస్థలు కలిస్తేనే గానీ ఈ కేసు నీ హ్యాండిల్ చేయలేరు. ఈడీ ఆరోపణల ప్రకారం బ్లాక్ మనీ ఉన్నందుకు ఐటీ, ఎకనామిక్స్ అఫెన్సేస్ మరియు కరప్షన్ ఉన్నందుకు సీబీఐ మరియు ఈడీ వచ్చాయి తప్పితే ఇందులో బీజేపీ కి మోడీ కి ఎమ్ సంబంధం ఉంది. మనీ లాండరింగ్ కేసుల వల్ల పెద్ద పెద్ద అంతర్జాతీయ కంపెనీలే కొన్ని వందల కోట్లల్లో ఫైన్ నీ కట్టాల్సి వస్తుంది. మీ అక్క కూడా చేసింది మామూలు స్కాం కాదు హైదరాబాద్ గల్లీలో చేసి వుంటే కథ వేరేగా ఉండేదేమో కానీ ఈ స్కాం ఢిల్లీ గల్లీలో జరిగింది కాబట్టి మూడు ఏజెన్సీస్ వచ్చాయి. ఎదో ఎంపీ ఎలక్షన్స్ లో బీజేపీ నీ నెగటివ్ చేయడానికి ఈ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు తప్పా మరొకటి కనిపించడం లేదు అని జ్యోతి పండాల్ వ్యాఖ్యా నించారు. ఈ రాబోయే ఎలక్షన్స్ లో ఓట్ల కోసం ప్రతి వాడు మోడీ నీ విమర్శించిచడం ఫ్యాషన్ అయ్యింది అని కానీ ఎవరు కూడా మోడీ నీడను కూడా తాకలేరు అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. మీది సముద్రం లో మునిగి పోయిన ఓడనే కావున మీరు ఎన్ని చిల్లర రాజకీయాలు చేసిన మీ పప్పులు వుడకవు అని జ్యోతి పండాల్ ఎద్దేవ చేశారు. ఏ మాటకి ఆ మాట చెప్పుకోవాలంటే మీ అక్క మాత్రం సమాజానికి చాలా గట్టి మెసేజ్ నే ఇచ్చారు మహిళాలు దేంట్లో కూడా తక్కువ కాదు అని. ఈ విషయంలో మీ అక్కని చాలా మంది మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

* విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు
* పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలను సందర్శించాలి
* పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



**సిద్దిపేట మార్చి 19 (ప్రజాజ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఎన్నికల విధులు విధానాలు ఎన్ఫోర్స్మెంట్ వర్క్, పటిష్టమైన బందోబస్తు, క్రిటికల్, నార్మల్, పోలింగ్ కేంద్రాలు వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలి.అన్నారు .పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందని.అన్నారు సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలి.అన్నారు పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటనను వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలని తెలిపారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండల పరిధిలో 24X7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గత ఎన్నికలలో కేసులు నమోదైన వారిపైన, మరియు చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు. విపిఓ గ్రామాలను సందర్శించినప్పుడు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని గ్రూప్ లలో సమాచారాన్ని పంపించాలన్నారు.గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామములో ఏచిన్న సంఘటన జరిగినా సమాచారం వచ్చే విధంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెంపొందించుకోవాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు.ఎస్ఐలు, సీఐలు, ఏసీపీలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోసల్ చేయాలని సూచించారు, సిఇఐఆర్ పోర్టల్ ట్రేస్ అయినా సెల్ ఫోన్ లను సంబంధిత వ్యక్తుల వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించాలని సూచించారు. సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయినా డబ్బులను సంబంధిత బాధితులకు త్వరగా ఇప్పించే విధంగా బ్యాంకు అధికారులతో ప్రతిరోజు మానిటర్ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగు ఉన్న కేసులను త్వరగా ఛేదించాలని తెలిపారు. పోక్సో, ఎస్సీఎస్టీ మహిళలకు సంబంధించిన కేసులలో 60 రోజులలో కేసుల పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని సూచించారు. పోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో ఎఫ్ఐఆర్ నుండి చార్జి సీటు వరకు ప్రతి అంశంలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండే విధంగా పరిశోధన జరగాలని తెలిపారు. 2023 సంవత్సరంలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మరియు అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలు ప్రకటించారు .మంగళవారం కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, చేతుల మీదుగా సేవా పథకాలు అధికారులకు సిబ్బందికి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణలో నిజాయితీగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఉండే ప్రతి అధికారికి డిపార్ట్మెంట్లో ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందని ఆ గుర్తింపుకే నిదర్శనంగా రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచంద్రరావు, సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, సుమన్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, సీఐలు, ఎస్ఐలు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం ప్రజాజ్యోతి :** అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ రాధిక గణేష్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 11 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ రాధిక గణేష్ గౌడ్ దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో , రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్,రామాగౌడ్,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అరుణ్ గౌడ్ చక్రదర్ గౌడ్ ,కిష్టయ్య ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం



**సిర్గాపూర్ మార్చ్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి.తహసీల్ ఆఫీస్ లో జరుగుతున్న లాంఛలపై మండి పడ్డారు.ధరణి ప్రక్షాళన (స్పెషల్ డ్రైవ్) పెరుతో మరియు బర్త్ సర్టిఫికెట్ ఏది కావాలన్న లంచం ఇస్తేనే పనులు చేస్తా అని అంటున్నారని, నా ఇంటికి వచ్చి ప్రజలు వాపోతున్నారని ఆయన అన్నారు.ఇలాంటివి అసలు సహించేది లేదని తొందరలో కలెక్టర్ తో వచ్చి మొత్తం బండారం బయట తీస్తానని అన్నారు.నీటి సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.వైద్యంలో ఎక్కడ ఏమి తగ్గకుండా చూసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని డాక్టర్ విజయ్ కుమార్ తో అన్నారు.విద్యుత్ శాఖ వారితో వచ్చేది ఎండ కాలం కాబట్టి ప్రజలకు, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు.సమావేశంలో వచ్చిన కంప్లేట్లను త్వరగా పని పూర్తి చేయ్యాలన్నారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో అటెండెన్స్ తక్కువ కాకూడదని దానిపై దృష్టి సారించాలన్నారు. పిల్లలకు, గర్భినులకు పోషక ఆహార పదార్థాలు, అవగాహన లోపం రాకుండా చూసుకోవాలని అన్నారు. అంగన్వాడీలో కేటాయించిన ఆహారాన్ని కరెక్ట్ గా అందించాలని అన్నారు.గతంలో లేని సీసీ రోడ్డు పై బిల్లులు లేపుకున్నారని, ఇప్పుడు ఇలాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. యువతకి బిజినెస్(స్వయం ఉపాధి)లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ పై అవగాహన కల్పించాలని వారికి ఒక దారి చూపాలని అన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసుకొని అభివృది దిశగా వెళ్దాం అని అన్నారు. అసలైన అర్హులకు అన్ని పథకాలు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని రురల్ ఇండస్ట్రీ పాలసీ తీసుకురావాలని విన్నవించనని దాని వల్ల మహిళలు, యువతకు ఒక మార్గం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీపీ జారా మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ప్రయాగ్ బాయ్ మాధవ్ రావ్, ఎంపీటీసీలు, పంచాయత్ కార్యదర్శిలు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

* ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ



**సిర్గాపూర్ మార్చ్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో పోషణ పక్వాడ్ సదస్సు మంగళవారం నిర్వహించారు. పోషణ పక్షం(పక్వాడ్ )సందర్భంగా పోషన్ బి, పడాయి బి లో పోషకహారం,హ్యాండ్ వాష్, ప్రిస్కూల్ ఆట పాటల లేర్నింగ్ కార్నర్లు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ మాట్లాడుతూ...గర్భిణులు, బాలింతలు, బాలికలు, చిన్నారులు పౌష్టిక ఆహర లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్షం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, తల్లులకు పోషణ విలువలు చిరు ధాన్యాలపై, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సరైన పోషణ పౌష్టికాహారం, తాగునీరు, పరిశుభ్రతపై అంగన్వాడీ టీచర్లు, అధికారులు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. చిరుధాన్యాల ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చు అని, శరీరానికి తగిన పెరుగుదల వస్తుందని అన్నారు. ఎముకలు బలంగా, దృఢంగా ఉంటాయని అన్నారు. అంతేగాక మన పరిసరాలను, మన చేతులను ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చంద్రకళ, బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం

డి డబ్ల్యూఓ బ్రహ్మజీ



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట్ లోని అంగన్వాడి కేంద్రంలో మెదక్ డి డబ్ల్యు ఓ బ్రహ్మజీ ఆదేశాల మేరకు పోషన్ పక్వాడలో భాగంగా శ్రీమంతాలు అన్నప్రాసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి డబ్లూఓ బ్రహ్మజీ సిడిపివో హేమ భార్గవి హాజరు అయ్యారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు చిరుధాన్యాలు,పోషకాహారం పై అవగాహన కల్పించారు ప్రతిరోజు మనం తినే ఆహారంలో చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలను కలిపి తీసుకోవాలన్నారు అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని గర్భిణీ బాలింతలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు,అంగన్వాడి టీచర్లు తయారుచేసిన ప్రీస్కూల్ మెటీరియల్ ని చూసి టీచర్లను అభినందించారు,ప్రీస్కూల్ మెటీరియల్ ద్వారా పిల్లలకి ప్రతిరోజు ప్రీస్కూల్ కార్యక్రమాలు ఏ విధంగా చెప్తున్నారో వివరించారు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలలో ఈసీసీఈ పాలసీ ద్వారా ప్రాథమిక విద్యా బోధన జరుగుతుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలను నడుపుతున్నారని వారు వివరించారు,అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలు చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం జరిపించారు,ఈ కార్యక్రమంలో స్థానిక సూపర్వైజర్ సంతోష,అంగన్వాడి టీచర్లు నవీన,కృష్ణవేణి,హెల్పర్స్ పాల్గొన్నారు అనంతరం తిమ్మాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోశం పక్వాడ కార్యక్రమాలు జరిపించారు,ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ వసుమతి, అంగన్వాడి టీచర్ రేణుక,తల్లులు,పాల్గొన్నారు

## వడగళ్ళ వానకు దెబ్బతిన్న జొన్న పంట

* ఉజలంపాడు గ్రామపంచాయతీలోని లక్ష్మినాయక్ తాండలో



**సిర్గాపూర్ మార్చ్ 19(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడు గ్రామపంచాయతీలోని లక్ష్మినాయక్ తాండకు చెందిన గంగారం రాథోడ్ అనే రైతు జొన్న పంట గత రెండు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వానకు పూర్తిగా నేలకొరిగింది.అప్పులతో పంటలు వేసి అకాల వర్షానికి పంట పూర్తిగా దెబ్బతిన్నదని నిరుపేద రైతు అయిన గంగారం కుటుంబంతో పాటు మండల పరిధిలోని రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ శ్రీమతి శోభవతి శేరికర్ మంగళవారం తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

## గోటి తలంబ్రాల దీక్ష అద్భుతం

రామకోటి రామరాజు రామభక్తి ఆమోఘం
ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



**రాయపోల్ మార్చి 19 (ప్రజా జ్యోతి):** శ్రీరామకోటి భక్త సమాజం నిర్వహిస్తున్న కోటి తలంబ్రాల దీక్షలలో మంగళవారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి గారికి తలంబ్రాలు అంద జేశారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారు. ఆ తలంబ్రాలను ఎమ్మెల్సీ గారు రామనామాన్ని స్మరిస్తూ గోటితో ఒడ్లు ఒలిచి తలంబ్రాలుగా చేసి రామభక్తిని చాటుకున్నాడు.ఈ సం దర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచల శ్రీరా ముని కల్యాణానికి గోటి తలంబ్రాలు ఉపయోగించడం ఆనవా యితీ. తెలంగాణ రాష్ట్రం నుండి మన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇలాంటి అద్భుత ఆవకాశం దక్కడం రామ కోటి రామరాజు గారు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలే కార ణం అన్నారు. ఈ 150కిలోల తలంబ్రాల దీక్షలో లక్ష మంది భక్తులను భాగస్వాములుగా చేస్తున్న ఆయన రామభక్తి ఆమోఘమన్నాడు.

## వాల్మికి బోయాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

–మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరిన వాల్మీకి బోయ సంఘం ప్రతినిధులు

తాండూర్ మార్చ్ 19 ప్రజాజ్యోతి : రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పలుకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా వాల్మీకి బోయ కులానికి చెందిన పలువురు ప్రతినిధుల బృందం వాల్మీకి బోయ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేయాలంటూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి, స్టేట్ జనరల్ సెక్రెటరీ



వెంకటరమణ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోపాల్ సంఘం నాయకులు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కులాల ప్రాతిపదికన ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో వాల్మికి బోయ కులస్తుల కోసం కార్పొరేషన్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇట్టి విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వాల్మికి కార్పొరేషన్ ను కూడా మిగతా కార్పొరేషన్ల జాబితాలో చేర్చాలని కోరుతనని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం ప్రతినిధుల బృందం ఉన్నారు.

## ఏ ఆర్ కానిస్టేబుల్ కృష్ణ అంత్యక్రియలు

పోలీసు లాంచనాలతో ఘనంగా నివాళులర్పించారు

బషీరాబాద్ మార్చ్ 19 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది ఎస్సై తెలిపిన వివరాల





ప్రకారం వికారాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఏ.ఆర్. కానిస్టేబుల్‌గా విదులు నిర్వర్తిస్తున్న కృష్ణరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలినదే. కృష్ణ యొక్క పార్తీవ దేహాన్ని, తన స్వంత గ్రామమైన అల్లాపూర్, బషీరాబాద్ మండల పరిధిలో కుటుంబ సభ్యుల సమక్షంలో నిన్న 18.03.2024 సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. జిల్లా ఎస్.పి ఎన్ కోటిరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు లాంచనాలతో తుది వీడ్కోలుగా గార్డ్ ఆఫ్ హానర్‌తో పోలీసులు ఘణంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ రూరల్ సి.ఐ,అశోక్ కుమార్, డేవిడ్ విజయ్ ఆర్.ఐ వికారాబాద్, రమేష్ కుమార్ ఎస్.ఐ బషీరాబాద్, శివకుమార్ ఆర్.ఎస్.ఐ వికారాబాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బార్డర్ చెక్ పోస్ట్ లను అకస్మాత్తుగా తనిఖీ చేసిన తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి

బషీరాబాద్ మార్చ్ 19 ప్రజా జ్యోతి పార్లమెంటు ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నందున బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న మూడు బార్డర్ చెక్ పోస్ట్





మైల్వార్,నవాంద్గి, ఇందర్ చెడ్, చెక్ పోస్టులను మంగళవారం రోజు తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో చెక్ పోస్టుల పరిశీలించడం మరియు అక్కడే ఉన్న సిఆర్ పి ఎఫ్ పోలీస్ లతొ మాట్లాడి రిజిస్టర్ లాను పరిశీలించి సంతకాలు చేయడం జరిగింది . అనంతరం అక్కడినుండి బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ అమల్లో ఉ న్నందువలన ఎన్నికల నియమా నిబంధనలను తప్పకుండా అమలు చేయాలని పక్క రాష్ట్రాల నుండి డబ్బు మద్యం తరలించినటువంటి వ్యక్తులకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి, 50 వేల పైన రూపాయలు తీసుకువెళ్తే వాటికి తగినటువంటి పత్రాలు చుయించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలని అన్నారు.

# రక్తదాన ప్రదాత డాక్టర్ సంపత్ కుమార్

–155వ సారి రక్తదానం – ఆపత్కాలంలో రక్తదానం చేసి ఆదర్శమవుదాం

– డాక్టర్ సంపత్ కుమార్

తాండూర్ మార్చి 19 ప్రజా జ్యోతి: ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరికో రక్త దానం చేసిన శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కావలసిన రక్తం నమూనాలు లభించకపో వడంతో ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఇలాంటి సమయంలో నే రక్తదానం చేసి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడ గల కలుగుతామంటే కేవలం రక్తదానం చేయడంతోనే అని నిరూపించాడు డాక్టర్ సంపత్ కుమార్. ఆయన వయసు 56 సంవత్సరాలు యుక్త వయసులోనే రక్త దానం చేయాలని స్ఫూర్తి రావడంతో ఏమాత్రం నిర్లక్ష్యం చెయ్యకుండా జడియకుండా ఏకంగా 155 సార్లు తన ఓ నెగటివ్ రక్తం దానం చేసి ప్రాణాలను కాపాడాడు. వయసు మీద పడిన తన ఆరోగ్య రహస్యాన్ని తనలో దాచుకుంటూ ఎంతో చురుకైన పాత్ర పోషిస్తూ రక్తదానం చేసి నేటి యువతకు ఆదర్శవంతంగా నిలిచాడని పలువురు చర్చించుకుంటున్నారు. ఆరోగ్యం క్షమించింది ఆపరేషన్ చేయాల్సి వస్తుంది దానికి తగ్గట్టుగా రక్తం అవసరం ఉంది. అంతే ఓ కబురు వస్తుంది. అంతే ఎవరనేది ఎందుకని ఏమాత్రం వెనకడుగు వేయకుండా రక్తదానం చేసి ఎంతోమంది ప్రజల గుండెల్లో





ప్రాణదాతగా నిలిచాడు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తనకు మంచి ఆరోగ్యంతో పాటు ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచే విధంగా దేవుడిచ్చిన వరం నా రక్తం గ్రూపు ఓ నెగటివ్ కావడమేనని చెప్పారు. దీంతో ఇప్పటివరకు ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉ న్నవారికి సుమారుగా 155 సార్లు రక్తదాసనం చేశానన్నారు. నేటి యువకులు సైతం రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు.

## మురుగు కాలువలో పేరుకుపోతున్న మురుగునీరు చెత్త గడ్డి

నవాబుపేట్ మార్చి 19 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఉన్న మురుగునీరు ప్రవహించే కాలువలో చెత్త గడ్డి పేరుకుపోవడంతో నీరు ప్రవహించడానికి అవకాశం లేక అక్కడే మురుగునీరు నిలిచిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలోనే ఈ విధంగా మురుగునీరు ఆగిపోతే వర్షాకాలంలో ఇంకా ఇబ్బందులు తప్పవని అంటున్నారు. డ్రైనేజీ లో వచ్చే మురుగునీరు వెళ్లడానికి అవకాశం లేకుండా ఉన్న అధికారులు ఎందుకు స్పందించడం లేదు. పంచాయతీరాజ్ కార్యదర్శి గ్రామంలో ఎప్పుడు అందుబాటులో ఉండే కార్యదర్శి దీనిపై స్పందించి ఆ కాలువను మురుగునీరు ప్రవహించే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మురుగునీరు అనేది అందరు నడిచే రోడ్డు మార్గం పక్కనే ఉండటం వలన రాకపోకలు నడిచే వారికి దుర్వాసన వెదజల్లడం జరుగుతుందన్నారు. అదే విధముగా ఇలాంటి స్థితి కొనసాగితే దోమల బెడద తప్పదు అన్నారు. దోమల వలన టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి విశ్వపూరిత జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారి స్పందించి మురుగు నీరు నిల్వ లేకుండా కాలువలో నీరు ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఊరిలో చెత్త బండి ఉన్న ఈ మురుగునీరులో చెత్త వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. చెత్తను చెత్త బండి లోనే వేసే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు.



## ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు రెండు రోజులలో పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి19( ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు రెండు రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళ వారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వార సంబంధిత అధికారులకు సి సి రోడ్ల కు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న పనులన్నీ పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో ఏమేమి పనులు అవసరమో వాటినే చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామంలో ముళ్ళ పొదలు క్లియర్ చేయడం, రోడ్ల కు సంబంధించి భూమి చదును చేయడం గ్రామాలలో పెండింగ్ ఉ న్న పనులన్నింటిని రెండు రోజుల్లో పూర్తి చేసి, పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. గ్రామ పరిదిలో పంచాయతి సెక్రెటరి లను ఇన్వాల్వ్ చేసి గ్రామానికి ఉపయోగ పడే పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు 100 శాతం పనులు పూర్తి చేయి%శీ%చాలని, గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని



కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచుకోవాలన్నారు. గ్రామా పరిదిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టి కి తీసుకురావాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలంలో ఏ తేది వరకు ఎఫ్ టి ఓ జనరేట్ అయినది , ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టి ఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్ టి ఓ జనరేట్ అయ్యేవిదంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచడానికి అగస్త్య ఫౌండేషన్ కృషి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత

చేవెళ్ల మార్చ్ 19 (ప్రజా జ్యోతి): చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత అధ్యక్షతన అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తో పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐదు సంవత్సరాల ఒప్పందం సందర్భంగా ఆలోచించేలా చేయడం ఇందుకు అగస్త్య ద్వారా సైన్స్ ఆన్ విల్స్ సైన్స్ సెంటర్లు ల్యాబ్ ఇన్ బైక్ మొబైల్స్ వారి ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచడానికి అగస్య ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. అందుకు చేవెళ్ల ప్రభుత్వ కళాశాలతో అగస్త్య





కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో విద్యార్థులు అధ్యాపకులు ఆవిష్కరణ దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈ ఒప్పందం ఎంతగానో దోహదం చేస్తుందన్న ఆశాభావం వారు వ్యక్తం చేశారు. ఇందుకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తరపున వచ్చిన దశరథ్ రమేష్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ... ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులు వివిధ నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ముఖ్యంగా పట్టుదల వదలకుండ ప్రయత్నించండం చురుకుగా పాల్గొనడం,ఆలోచన అభివృద్ధి, స్వీయ నియంత్రణ, టీం వర్క్, నాయకత్వ లక్షణం స్వతంత్రంగా ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అగస్త్య లక్ష్యం భారతదేశంలో ఆర్థికంగా వెనుకబడిన పిల్లలు ఉపాధ్యాయులలో ఉ త్సుకతను రేకెత్తించడం సృజనాత్మకతను పెంపొందించడం విశ్వాసాన్ని కలిగించడం అన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్ ప్రయోగాత్మక సైన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో ఇది ఒకటి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ అనురాధ, వైష్ణవి, రూప్నా రవీంద్రన్, డాక్టర్ జ్యోతి, సతీష్ వెంకటేశ్వర్లు, వీరేశం, స్వర్ణలత వెంకటలక్ష్మి, శకుంతల, రాగిణి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నా జీవితం మొత్తం కార్మికులతోనే, కార్మికులకు న్యాయం చేయడమే నా లక్ష్యం

–బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

కూకట్ పల్లి, మార్చి 19 (ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సవిటర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సిహెచ్ వెంకట్ రావు అనే కార్మికుడు గత ఏడు సంవత్సరాల నుంచి పనిచేస్తుండేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల కంపెనీ డ్యూటీ మానేశాడు. వెంకట్ రవ్ అనే కార్మికుడికి రావాల్సిన గ్రాడ్యుయేట్ ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఏడు సంవత్సరాల గ్రాడ్యుయేట్ రూపాయలను ఇప్పించారు. కార్మికుడు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, ప్రేమ్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



## టెక్నాలజీ విద్యను ప్రోత్సహించేలా గ్లోబల్ లాజిక్ విస్తరణ

హైదరాబాద్, మార్చి 19 (ప్రజా జ్యోతి) : తెలంగాణా ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలో టెక్నాలజీ,



ఐటీ విద్యను ప్రోత్సహించడానికి, ఐటీ ప్రతిభ, సేవలకు తెలంగాణను ఒక ప్రధానమైన కేంద్రంగా నిర్మించడానికి తమ కంటెంట్ ఇంజనీరింగ్ వ్యాపార కార్యకలాపాల విస్తరణలో భాగంగా మహబూబ్ నగర్ లో తమ కొత్త శాటిలైట్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు హిటాచీ గ్రూప్ కంపెనీ, డిజిటల్ ఇంజనీరింగ్ లో అగ్రగామి గ్లోబల్ లాజిక్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ, డైరెక్టర్ ఏపీఏసీ పీయూష్ ఝా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ వీపీ, గ్లోబల్ లాజిక్ కంటెంట్ ఇంజినీరింగ్ గ్లోబల్ హెడ్ అవ్నీష్ సింగ్ తో కలసి ఆయన మాట్లాడుతూ గ్లోబల్ లాజిక్ తెలంగాణ ప్రభుత్వానికి చెందిన స్వచ్ఛంద సంస్థ స్కిల్ అండ్ నాలెడ్జ్ కోసం తెలంగాణ అకాడమీతో కూడా భాగస్వామ్యం చెందామని అన్నారు. ఇది రాష్ట్రానికి చెందిన యువత నైపుణ్యాలను మెరుగు పరచి వారికి మరింత ఉద్యోగ అవకాశాలు లభించేలా చేస్తుందన్నారు.

## దుర్మార్గాలు, దురాగతాలను అణచివేసిన ఘనత మల్లు స్వరాజ్యందే

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలు
- మల్లు స్వరాజ్యం పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

యాచారం, మార్చి 19 (ప్రజాజ్యోతి): తమ్మలోనిగూడ గేట్ సమీపంలోని శ్రీ లక్ష్మీ సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. మొదట ఆ నాయకులు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం చారిత్రాత్మక నేపథ్యం కలిగిన పోరాటాలెన్నో నిర్వహించారని బడుగు జీవుల చేత బంధూకు పట్టించి తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాటంలో నిజాం రజాకార్ల సేనలను తరిమికొట్టిన వీరవనిత, ధీరవనిత అంటూ కొనియాడారు. రాచరిక రాజ్యంలో నిజాం నవాబుల పరిపాలనలో దుర్మార్గాలెన్నో, దురాగతాలెన్నో అణచివేసిన ఘనత మల్లు స్వరాజ్యందే అన్నారు.బూర్జువా రాజకీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాయని ప్రతి కార్యకర్త మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా మండల కార్యదర్శి వర్గ సభ్యులు పి. అంజయ్య, పి. బ్రహ్మయ్య, చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, మండలకమిటి సభ్యులు. ఫిరాటి వెంకటయ్య, యం జే.వినోద్ కూమార్. శ్రీమన్నారాయణ, తావు నాయక్, మల్లేష్, ఉడుతల జంగయ్య, లాజర్ తదితరులతోపాటు శాఖ కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మార్చి 19 (ప్రజా జ్యోతి) : మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా ఎదిగిన నాడే వారి హక్కులు కాపాడుకోగలరని తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షురాలు కొండు పుష్పలీల అన్నారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈటెల జమున మాట్లాడుతూ మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే



సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ మాధవి లత ప్రసంగిస్తూ సనాతన ధర్మం పట్ల మహిళలు అనుసరించిన విధానాల పట్ల మహిళల అభివృద్ధి సంక్షేమం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల వివరించి అందరి మన్నలను పొందారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహిళలకు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోలకం లక్ష్మీనారాయణ ముదిరాజ్, వైస్ చైర్మన్ పగిడాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి బీమా లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు లింగాల పుష్పలత, ప్రధాన కార్యదర్శి నీరజ ముదిరాజ్, నగర శాఖ అధ్యక్షులు గుండు నరసింహ ముదిరాజ్ కార్యదర్శి పుల్కం ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

● పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

● పాఠశాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

● పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి ● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**జమ్మికుంట, మార్చి19( ప్రజా జ్యోతి):** పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా, భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాస్తూ మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎంతమంది పరీక్ష రాస్తున్నారు.. ఎందరు హాజరయ్యారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు నీరసం నుంచి ఉపశమనం కలుగుతుందని, బలం చేకూరుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష జరిగే సమయంలో అధికారు లు అంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీవో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ శోభారాణి, డిఓ సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం..

– మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది

– గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి – ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

– కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాల పరిశీలన – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**జమ్మికుంట, మార్చి 19 (ప్రజాజ్యోతి):** మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుందని, పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణీలు రక్తహీనత నివారణకు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పప్పులు, కూరగాయలు ముఖ్యంగా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. వీటి ద్వారా మంచి శక్తి వస్తుందని, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. పెద్దలు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తద్వారా పిల్లలు కూడా మంచి అలవాట్లు నేర్చుకుంటారని పేర్కొన్నారు. బయట ఫుడ్డు తీసుకోవడం తగ్గించాలని, ఇంట్లోనే బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. కిషోర బాలికలు, గర్భిణీలు అంగన్వాడీ సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఉంటుందని తెలిపారు.. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, న్యూట్రిషన్ ఫుడ్ ను తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలను అధికంగా తీసుకుంటే వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అన్నప్రసన చేయించారు. అలాగే పలువురు గర్భిణీలకు సామూహికంగా సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, అదనపు డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ చందు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త ప్రశాంతి, ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, సిడిపిఓ తిరుమల, మెడికల్ ఆఫీసర్లు చందన, వరుణ పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాల పరిశీలన

కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ప్రతి ప్రదర్శన క్షేత్రం దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్మి కంపోస్టు, ఎర్రల ఎరువు తయారీ, చేపలు, కోళ్ల పెంపకంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలో చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని శాస్త్రవేత్తలకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సీనియర్ శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త ప్రశాంతి, ఆర్డీవో రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు...

## ప్రశాంతంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు

– అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -19:** జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఎన్టిపిసి లోని సెయింట్ క్లైర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నా యని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి హిందీ పరీక్షలో 7,712 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, మంగళవారం నాడు 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 పరీక్ష కేంద్రాలను, డి.ఈ.ఓ. 7 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జగిత్యాల రూరల్ మండల్
## ఎంపీపీ మంగళారపు మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జగిత్యాల రూరల్, మార్చి 19 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని బీఎల్ఎన్ గార్డెన్ లో జగిత్యాల రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు మంగళారపు మహేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గోపాల్ రావుపేట, తిప్పన్నపేట మాజీ సర్పంచ్ రౌత్ రాజలింగ్, రౌత్ గంగాధర్, హాస్నాబాద్ మల్లారెడ్డి, 300 మంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపీపీ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, జున్ను రాజేందర్, గాజంగి నందయ్య, శ్రీరాముల గంగాధర్, మాజీ దరూరి ఎంపీపీ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 19:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని , రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని, రంజాన్ పర్వదినం నాడు మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట సైతం వాణిజ్య సముదాయాలు తెరిచేందుకు అనుమతించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రంజాన్ నెల సందర్భంగా త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవా లని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని, గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## మత్స్య సంఘం డైరెక్టర్ పదవికి
## నామినేషన్ దాఖలు చేసిన పోతరవేణి క్రాంతి




**మంథని,మార్చి 19 (ప్రజా జ్యోతి)** జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ పెద్దపల్లి పాలకమండలి ఎన్నికలు నిర్వహణ సందర్భంగా మంథని పట్టణానికి చెందిన పోతార వేణి క్రాంతి మంగళవారం జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. మార్చి 23న పాలకమండలి ఎన్నికలు నిర్వహించనున్నారు. మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రి. నెం. పి -52) యొక్క పాలకమండలి ఎన్నికలను మార్చి 23న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ రావు గత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ సూచన మేరకు మార్చి 23 న రహస్య బ్యాలెట్ పద్ధతిన జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం లిమిటెడ్ యొక్క పాలకమండలి ఎన్నికలను నిర్వహించుటకు తనను ఎన్నికల అధికారిగా నియమించినట్లు జిల్లా సహకార అధికారి కార్యాలయ డిప్యూటీ రిజిస్టర్,ఆడిట్ అధికారి బి.రామ్మోహన్ తెలిపారు. మార్చి 23న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ ఎన్నికలో మొత్తం 11 జనరల్ క్యాటగిరి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి కూనారం రోడ్డులోనీ నందన గార్డెన్ లో మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరణ ఉంటుందని, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారు వెయ్యి రూపాయలు, వెనకబడిన తరగతుల వారు రెండు వేలు జనరల్ క్యాటగిరీ వాళ్ళు 4 వేల రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 1-30 నుండి 3-00 వరకు నామినేషన్లు పరిశీలించి అర్హమైన నామినేషన్ ల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ లు ఉపసంహరణ చేసుకోవచ్చని, నామినేషన్లు ఉపసంహరణ అనంతరం అర్హమైన తుది జాబితా, ఎన్నికల చిహ్నాలు ప్రకటించ నున్నట్లు తెలిపారు. మొత్తం స్థానాలకు మించి అర్హమైన నామినేషన్లు దాఖలు కానీ సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లు మార్చి 19న ప్రకటించడం జరుగుతుందని, పోటీ ఉన్నప్పుడు మార్చి 23న నందన గార్డెన్ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి, మధ్యాహ్నం 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**కథలాపూర్, మార్చి 19(ప్రజాజ్యోతి):** మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గోపు శ్రీనివాస్ భార్య రాధ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీంతో పాటు చింతకుంట గ్రామానికి చెందిన వేముల కర్నాకర్, ప్రమాదవశాత్తు పోచవ్వ మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా
## జిల్లా సరిహద్దులో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు

– చెక్ పోస్ట్ ల వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు

– ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి మద్యం,డబ్బు ఇతర అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలపలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వివరాలు తెలిపారు. తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి – జిల్లెల్ల చెక్ పోస్ట్, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధి – పెద్దమ్మ చెక్ పోస్ట్, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి – వెంకట్రావ్ పల్లి చెక్ పోస్ట్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఫజుల్ నగర్ చెక్ పోస్ట్, బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి – కొదురూపాక చెక్ పోస్ట్, రుద్రాంగి పోలీస్ స్టేషన్ పరిధి – మనాల క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు. ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దయనీయంగా తయారైన సిరిసిల్ల చేనేత కార్మికుల పరిస్థితి

– ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలి

– చేనేత ఐక్య కమిటీ ఆధ్వర్యంలో కార్మిక కుటుంబంకు ఆర్థికసాయం




**సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలో గతవారం క్రితం ఆత్మహత్య చేసుకున్న తాడుక శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 55 వేల రూపాయలు చెక్కును అందజేశారు. అలాగే బోర్ల శ్రీనివాస్ 25 కిలోల బియ్యం అందజేశారు. వారు మాట్లాడుతూ.. సిరిసిల్ల చేనేత కార్మికుల పరిస్థితి చాలా దయానియంగా తయారైందని రాష్ట్ర చేనేత ఐక్య కమిటీ నాయకులున్నారు. వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి చేతుల పనులు లేక గత ప్రభుత్వం హయంలో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సంబంధించిన పేమెంట్లు రాక మాస్టర్ వివర్స్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతు న్నారన్నారు. దీని మూలంగా పొట్ట గడవక అప్పు పుట్టక దిక్కుతోచని పరిస్థితుల్లో చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, బతుకమ్మ చీరల వలన కూడా కార్మికులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల ఉత్పత్తి వలన కొత్త పాలసీ తీసుకువచ్చి ప్రతి కార్మికుడికి నెలకు 20,000 విత్తనం పడే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అవసరమైన వస్త్రాలను సిరిసిల్ల ఒకటే కాకుండా అన్ని జిల్లాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ తయారు చేసి చేయించి నేత కార్మిక లోకానికి అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా గత వారం రోజుల క్రితం సిరిసిల్ల పట్టణంలో చేనేత కార్మికుడు తడక శ్రీనివాస్ అనే వ్యక్తి పొట్ట గడవక ఆత్మహత్య చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి తెస్తున్నామన్నారు. ఆ కుటుంబానికి ఇల్లు కూడా లేదు చాలా దయానియంగా ఉన్నారని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్నారు. వారి కుటుంబాన్ని ఆదుకొని వారికి తక్షణమే ఒక ఇల్లు మంజూరు చేయాలని, అదేవిధంగా చిన్నపిల్లలను గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని అన్నారు. కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా గ్రేషియా ఇవ్వాలని చేనేత తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, కోమటిపల్లి సదానందం, కార్యనిర్వహక అధ్యక్షులు సిలివేరి గణేష్, కోశాధికారి చిందం, అంకారపు సునీత, ఎలిగేటి శ్రీనివాస్, జడల చిరంజీవి, రావిరాల శ్రీనివాస్, కుడికాల భాస్కర్, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీ గాదా మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ నాయకుల గెలుపు కోసం కృషి చేయాలి

– జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్




**సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ అధ్యక్షతన జిల్లా అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరైన అంకని భాను మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినందున బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏలాంటి ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకత్వం మొత్తం బీఎస్పీ పార్టీతోనే ఉంటారని తెలియజేశారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ మహోనీయు లోధ్యమమని, ఈ ఉద్యమంలోనికి ఇలాంటి వాళ్ళు వస్తు వుంటారన్నారు. నిజమైన బహుజన వాదానికి పుట్టినిల్లు అయిన బహుజన సమాజ్ పార్టీ ద్వారానే బహుజన రాజ్యం సిద్ధిస్తుంది కాబట్టి కార్యకర్తలు ఎవరు నిరుత్సాహానికి గురి కాకుండా ఉంటూనే మరింత బలంగా తయారయ్యి, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, బహుజన సమాజ్ పార్టీ నాయకుల గెలుపు కోసం పూర్తి స్థాయిలో పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల వెంకన్న, జిల్లా ఇన్చార్జిలు చాకలి రమేష్, పిట్టల భూమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, జిల్లా ట్రెజరీ అబ్దుల్ నబీ, జిల్లా కార్యదర్శి తాటిపెల్లి అంజన్న, జిల్లా కార్యదర్శి అరుకాల రమేష్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి చెక్కపెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు లింగంపల్లి మదుకర్, నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్, జిల్లా బి వి ఎఫ్ కన్వీనర్ నరేష్, సిరిసిల్ల నియోజకవర్గ బివిఎఫ్ కన్వీనర్ సురేష్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తడుక బాను, ఉపాధ్యక్షుడు మెరుగు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శీను, వివిధ మండలాల అధ్యక్షులు గుండు ప్రేమ్ కుమార్, గజ్జెల ప్రశాంత్, ముస్తాబాద్ మండల ఇంచార్జీ జోగెల్లి శ్రీనివాస్, వేములవాడ మీడియా కో ఆర్డినేటర్ కాదాసు మహేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలవరిగిరి కొండకు పాదయాత్ర చేసిన క్రైస్తవులు

కల్లూరు మార్చి 19(ప్రజా జ్యోతి):
కల్లూరులో కలవరి గిరి కొండకు పాదయాత్ర చేస్తున్న లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు. ఉపవాస దీక్షలో భాగంగా కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చి సంఘ క్రైస్తవులు మంగళవారం చర్చి ఫాదర్ సురేష్ జోష్,ఫాదర్ ఆనంద్,ఫాదర్ విజయ్ ఆధ్వర్యంలో కల్లూరు నుండి పులయ్య బంజర,లోకవరం గ్రామాల మీదుగా



కల్లూరు గుట్టలపై వెలసిన సిలువ మ్రాను వద్దకు పాదయాత్రగా వెళ్లి కొండపై ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొని సంఘ క్రైస్తవులు అందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై వెలిసిన శిలువ మ్రాను వద్ద ప్రతి ఒక్కరు మోకరిల్లి ప్రార్థన నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేశారు. భక్తులు వారి కుటుంబ సభ్యుల సమస్యలను ఆ శిలువ మ్రాను ముందు ఉంచి ప్రార్థన నిర్వహించారు. అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు క్రైస్తవులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు భాగం ప్రభాకర్ రావు దామల రాజు జ్యోతి గోపిరెడ్డి ఏనుగు సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాగమయి కృషితో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కల్లూరు మార్చి 19 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామపంచాయతీలో అంతర్గత రోడ్లను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరావు ల సహకారంతో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కృషితో 21 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగింది. మంగళవారం రఘునాథ గూడెం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. తొలుత



చింతకుంట్ల ఈశ్వరా చారి ఇంటి వద్ద నుండి కొత్త రామాలయం వరకు ఐదు మీటర్ల పొడవు గల రోడ్డుకి మూడు లక్షల రూపాయలతో సిసి రోడ్డు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే రఘునాథ బంజర్ నందు 18 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ నిధులను విజియస్ నుండి ఆరు లక్షలు ఎస్డిఎఫ్ నిధులనుండి 15 లక్షల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల పార్టీ కాబట్టి ఒకేసారి పెద్ద మొత్తం నిధులు మంజూరు చేసిందని గ్రామాన్ని గుర్తు పెట్టుకొని నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కి, మంత్రులకి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కా రాణ, కర్నాటి రామకృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి, కుక్కా సాంబయ్య,పాశం నాగేశ్వరరావు,పడిగల రమేష్, బండి సూర్యనారాయణ,శీలం నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, బండి నరసింహారావు, ముళ్ళపాటి కృష్ణయ్య,కుక్కా కృష్ణ,పోతురాజు రాము, ముళ్ళపాటి రాంబాబు,శ్రీను, లాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అవసరాలకు అనుగుణంగా మొక్కలను పెంచాలి

### - నర్సరీలను పరిశీలించిన అధికారులు

పాల్వంచ, మార్చి 19, ప్రజాజ్యోతి :
పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, బసవతారక కాలనీ, జగన్నాధపురం, కేశవాపురం గ్రామ పంచాయతీ నర్సరీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ విద్యాచందన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నర్సరీలో 100శాతం జర్మినేషన్ ఉండేలా చూడాలని, గ్రామ పంచాయతీ అవసరాలకు అనుగుణంగా మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కల రకం





తెలిసేలా ప్రతి బెడ్ ముందు బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఏపీవో పోరండ్ల రంగా, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, రాంబాబు, సాయిరాం క్షేత్ర సహాయకులు నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

- గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పాల్వంచ మండల పరిధిలోని యానంబైలు, ప్రభాత్ నగర్ గ్రామ పంచాయతీ నర్సరీలు, పారిశుద్ధ్య పనులు, గ్రామ పంచాయతీ రికార్డులను కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కె.రాజీవ్ కుమార్ పరిశీలించారు. మండలంలో కార్యదర్శులు విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిరంతరం 100శాతం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బోగ్గా నారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు దేవ్ సింగ్, రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్సభ ఎన్నికల నిర్వహణపై సమీక్షను నిర్వహించిన జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 19 ప్రజా జ్యోతి.
ఎన్నికల నిర్వహణలో ఏ దశలోనూ లోపాలు లేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, ఏఆర్ఓ, డిఎస్పీ, ఏసీపీ, నోడల్ అధికారులతో లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న తప్పిదానికి తావివ్వకుండా వంద శాతం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరక ఏప్రిల్ 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26న స్క్రూటిని, ఏప్రిల్ 29 వరకు అభ్యర్థుల ఉపసంహరణ ఉండగా, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందని ఆయన అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి బృందాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిఘా బృందాలు తమకు కేటాయించిన ప్రదేశాల్లో విధుల నిర్వహణ చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయించిన బృందాలు ఏ ఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేసింది అడిగి తెలుసుకున్నారు. ఏఆర్ఓ లు నిఘా బృందాల పర్యవేక్షణ చేయాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం లోపల సిసి కెమెరా ల ఏర్పాటు వందశాతం చేయాలని, పోలీసుల నివేదిక మేరకు పోలింగ్ కేంద్రాల వెలుపల సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. ఏఆర్ఓలు, పోలీస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, మౌళిక సదుపాయాల పరంగా, భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యల



గురించి కార్యాచరణ చేయాలన్నారు. సువిధ సింగిల్ విండో ద్వారా అనుమతులు జారిచేయాలని, నిర్ణీత కాలవ్యవధిలోగా అనుమతులు జారీ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రవాణా కార్యాచరణ పకడ్బందీగా చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఆయా సెగ్మెంట్ల పరిధిలోను, రిషిప్షన్ కేంద్రం ఒకేచోట కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి, రిషిప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ఎన్నికల పరిశీలకుల సందర్శన లోగా కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సి విజిల్ పై విస్తృత చేయాలన్నారు. యువతతో సమావేశాలు నిర్వహించి, సి-విజిల్ పై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఒక సెక్టార్ లో గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాలుండే విధంగా మరో 10 అదనపు సెక్టార్లు ఏర్పాటుచేశామన్నారు. ఒక పోలింగ్ కేంద్రం ఒకటి కంటే ఎక్కువ సెక్టార్లలో ఉండకుండా చూడాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులకు హెూం ఓటింగ్ నిమిత్తం ఫారం -12డి లను ఇంటింటికి అందజేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ నగదు, లిక్కర్, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు, 24 గంటల నిఘా ఉంచినట్లు తెలిపారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా




చూడాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదగాలన్నారు. అనుమానిత రవాణా పట్ల చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రచార సామాగ్రిపై ప్రచురణకర్త పేరు, వివరాలు లేకుంటే సీజ్ చేయాలన్నారు. సీజర్ కు 102 కూడా ఉపయోగించాలన్నారు. సీజర్ సమయంలో అన్ని నియమ నిబంధనలను పాటించాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు మార్గదర్శకాల మేరకు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపిఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద రావు, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం ఆర్డీవోలు గణేష్, శ్రీనివాస్, మధు, డిసిఓ మురళీధర్ రావు, ఐటి అధికారి సాయి కుమార్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కే. శ్రీరామ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత దుర్వ్యసనాలు దూరం పెట్టి క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, మార్చి 19, ప్రజాజ్యోతి :
యువత దుర్వ్యసనాలకు గురి కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని నారాయణరావుపేటలో 15 రోజుల పాటు నిర్వహించిన టీవీఎన్





మెమోరియల్ క్రికెట్ కప్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. నారాయణరావుపేట ప్రాంత ప్రముఖులు మేకా త్యాగరాజు, కోళ్ల వెంకటేశ్వరరెడ్డి, దేవరకొండ సురేష్, రేగలగడ్డ చంద్రశేఖర్, కొల్లు వెంకటరెడ్డి, యర్రబోతు పుల్లయ్య కరోనా కాలంలో మరణించారు. వారి జ్ఞాపకార్థం గ్రామస్థులు యర్రబోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశీల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో విజేతలకు కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం వలన వారు రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా వారికి క్రీడల రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన యువతలో దాగి వున్నశక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయని కొత్వాల అన్నారు. ప్రథమ బహుమతి పినపాక కు చెందిన సురేష్ 11 జట్టుకు షీల్డు తో పాటు 20,000 రూపాయల నగదు, రెండవ బహుమతి కల్వరి 11 జట్టుకు 10,000 రూపాయల నగదు తో పాటు షీల్డు, మూడవ బహుమతి 5,000 రూపాయల నగదు తో పాటు షీల్డులను కొత్వాల బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోండం వెంకన్న, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శారద, నిర్వాహకులు యర్రపోతు సంతోష్ కుమార్, గుండమల్ల అఖిల్, కాటారపు వంశి, నాయకులు దారా చిరంజీవి, పర్వా సురేందర్ రెడ్డి, ఉండేటి శాంతివర్ధన్, మోదుగు రత్నాకర్, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలి..

### అండగా ఏఐటీయూసీ ,సిపిఐ పోరాడుతుంది

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు: అయోధ్యచారి

మణుగూరు రూరల్, మార్చి 19, ప్రజాజ్యోతి :
లారీ ఓనర్స్ ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలని మీకు అండగా ఏఐటీయూసీ సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని, సింగరేణి





అధికారులతో మాట్లాడి లారీలకు లోడింగ్ పెంచుతామని దీనికోసం సమిష్టి కృషి అవసరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. సోమవారం మణుగూరు లారీ ఓనర్స్ ఆఫీసులో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి అయోధ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . లారీ ఓనర్ లు కలిసిమెలిసి ఐక్యంగా ముందుకు సాగాలని, రాజకీయాలు పక్కన పెట్టి ఏకతాటిపైకి లారీ ఓనర్స్ రావాలని, మీకు అండగా ఏఐటీయూసీ, సిపిఐ నిలుస్తుందని వారు అన్నారు. లారీ ఆఫీస్అ సోసియేషన్ ఇక్కడ ఉందంటే దానికి కారణం సిపిఐ పార్టీ అని, అది ఎవరు మర్చిపోకూడదని, ఒకప్పుడు బొగ్గు ముఠా,గుమ్మస్తా సంఘం, లారీ ఓనర్స్, కోల్ ట్రాన్స్పోర్ట్ అందరూ ఐకమత్యంగా ఏఐటియుసి , సిపిఐ నాయకత్వంలోనే ఉండేవారని, కొందరు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం యూనియన్ ని చీల్చి ఇబ్బందులు గురి చేశారని వారు గుర్తు చేసుకున్నారు. ఏది ఏమైనా కార్మికులు కర్షకులు, పేదవారు, బడుగుల కోసం, వారి పక్షానే సిపిఐ ఎర్ర జెండా పోరాటం కొనసాగిస్తుందని, ఎన్నో ఇబ్బందులు పడుతూ.. కష్టనష్టాలతో లారీలను , ఫైనాన్స్ కట్టుకుంటూ.. నడుపుకుంటున్నటువంటి లారీ ఓనర్లు ,లోడింగ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీ సమస్యలను సింగరేణి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లోడింగ్ పెంచే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో , సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి, పుల్లారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ ,ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ,ఉపాధ్యక్షులు ఆదర్ల సురేందర్, మిడిదొడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొనగా ,పెద్ద ఎత్తున లారీ ఓనర్ లు పాల్గొన్నారు.

## జావేద్ కు సముచిత స్థానం కల్పించాలి

### డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి

ఖమ్మం మార్చి 19 ప్రజాజ్యోతి.
గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి ముందు



పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## జూకంటి శశిధర్ రాజు సస్పెన్షన్ రద్దు చేయాలి

మణుగూరు, మార్చి 19, ప్రజాజ్యోతి
మందమర్రి ఏరియా లో దురదృష్టవశాత్తు జరిగిన ఫాటల్ ప్రమాదం గురించి సిఎంఓఏఐ తరుపున ప్రగాఢ విచారాన్ని వ్యక్తపరుస్తున్నట్లు సీఎంఓఏఐ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ప్రకటనలో తెలిపారు. ప్రమాదం విషయం లో పూర్తిస్థాయి ఎంక్వయిరీ నివేదిక రాక ముందే ఒక అధికారిని సస్పెండ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. దీనివల్ల




అధికారుల ఆత్మ స్థైర్యం దెబ్బతినడం తో పాటు పారిశ్రామిక సంబంధాలు కూడా క్షీణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గౌరవ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు సాధించాలనే ఉద్దేశంతో త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్న అధికారుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, టెండల్ ముఖద్ధం గని వద్ద నుండి తీసుకొని వచ్చిన పాత త్రాడు ను ఇంజనీర్ అనుమతి లేకుండా ఉపయోగించడం వలన ప్రమాదం జరిగిందన్నారు. అంతకుముందు, గనికి కావలిసిన మెటీరియల్సు స్టోర్ లోని చైన్లను వాడి లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం డబ్ల్యూ- స్ట్రాప్ ను మాత్రమే గని నుండి తెచ్చిన రోప్ ను ఉపయోగించి లోడ్ చేయుటకు ప్రయత్నించడం జరిగిందని, గని నుండి తెచ్చిన రోపును ఇన్సుర్ చేసుకోలేదని స్టోర్ ఇంజనీర్ ను సస్పెండ్ చేయడము సరి అయింది కాదని అన్నారు. మానవతా దృక్పధం తో పూర్తిస్థాయి ఎంక్వయిరీ నిర్వహించిన తర్వాత, దోషులుగా తేలితే చట్ట ప్రకారం ఎలాంటి శిక్ష అయినా విధించగలరని మనవి చేస్తున్నట్లు ప్రకటించారు. శశిధర్ రాజు ఇచ్చిన సస్పెన్షన్ ను రద్దు చేయాలని సీఎంఓఏఐ తరుపున కోరారు.

## త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిను జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.

ఖమ్మం ప్రతినిధి మార్చి 19 ప్రజాజ్యోతి.
జిల్లాలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివో, పీఆర్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్లతో త్రాగునీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు



తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో పట్టణ ప్రాంత పరిధిలో 804 బోర్లు, 151 పంప్ లు పనిచేస్తున్నట్లు, గ్రామీణ ప్రాంత పరిధిలో 1627 బోర్లు, 7199 పంప్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వనరులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, సిపిఓ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం పని చెయ్యాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్

ఇబ్రహీంపట్నం, మార్చి 19 (ప్రజాజ్యోతి):
భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన నాటి తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో కీలక భూమిక పోషించిన గొప్ప విప్లవ యోధురాలు మల్లు స్వరాజ్యం అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ



సభ్యులు డి కిషన్ అన్నారు. ఉక్కు మహిళ మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాగన్న గూడ లోని పార్టీ కార్యాలయంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డి కిషన్ మాట్లాడుతూ దున్నే వాడికి భూమి, వెట్టిచాకిరీ అంతం, నిజాం నిరాంకుశ పాలన నుండి ప్రజల్ని విముక్తి చేయాలనీ తన 13వ ఏటనే తన పాటలతో, మాటలతో ప్రజలని ఐక్యం చేసి చైతన్యం చేశారని 2 పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వార్ధంగా పని చేశారని అన్నారు. నేటి ప్రభుత్వాలు పెట్టుబడుదారులకు, భూస్వాములకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ పెద్దలకు లాభలు చేకూరుస్తూ ప్రజలపై భారలు మోపుతున్నాయని అన్నారు. అలాంటి విధానాలను తిప్పికొట్టడం కోసం ప్రజల్ని చైతన్యం చేసి పోరాటం వైపు నడిపించడమే మల్లు స్వరాజ్యంకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యంజె ప్రకాష్ కారత్, మున్సిపల్ నాయకులు ఏం.సత్యనారాయణ, జె ఆశీర్వాదం, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుంటలో అక్రమంగా మట్టి తరలింపు..

**-ధ్వంసమైన తాగునీటి బోరు**
**-నీటి సరఫరా నిలిచిపోయి తండా ప్రజల ఇక్కట్లు**
**-అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని పలువురు తండావాసులు డిమాండ్..**
**-ఫిర్యాదు చేసిన అధికారుల పట్టించుకోవడం లేదని ఆరోపణ**

మరిపెడ,మార్చి19 (ప్రజా జ్యోతి)
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని చోక్ల తండా శివారు గోళోని కుంటలో కొందరు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. దీంతో చోట్ల తండా ప్రజలకు సరఫరాయే బోరు పూర్తిగా ధ్వంసం అయింది. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులకు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. బాధిత తండావాసుల కథనం ప్రకారం.. మున్సిపాలిటీ కేంద్రం రెండో వార్డులోని చోట్ల తండా ప్రజల తాగునీటి సౌకర్యం తండా శివాని గోళోని కుంటలో గత ప్రభుత్వ హయాంలో బోరు మోటర్ ఏర్పాటు చేయడం జరిగింది. వేసవిలో



అక్కడి నుంచి తండాకు సైఫోన్ ద్వారా నీటి సరఫరా అవుతుంది. ఈ క్రమంలో మున్సిపాలిటీ కేంద్రంలోని బోడ అమృతంలకు చెందిన ఓ వ్యక్తి తన జెసిబిని ఉపయోగించి రాత్రికి రాత్రే వందల ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించాడు. దీంతో తండాకు సరఫరాయే బోరు మోటర్ సైఫోన్ పైకి తేలి పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రస్తుతం వేసవికాలం సంభవించడంతో మిషన్ భగీరథ నీటి సరఫరా కటకటగా మారింది. ఇటు బోరు మోటర్ ధ్వంసం కావడంతో పాటు అటు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో తండా ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని తండావాసులు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు మోటర్ సైఫోన్ ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని తండా ప్రజలకు తాగునీరు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని చొక్లా తండాకు చెందిన బానోతు నరేష్,కిషన్ బానోతు సుందర్ బానోతు పాండు,కీమా, బోడ కస్న,వీరన్న, రాము కోరుతున్నారు. లేని క్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు హెచ్చరించారు.

## అనాథల అధ్యక్షులు వెంకటయ్యకు తగిన గుర్తింపు ప్రశంసా పత్రం అందజేసిన ఎంపీ ఆర్.కృష్ణయ్య

### రెండు దశాబ్దాలుగా అనాథలకు వెంకటయ్య సేవలు

హైదరాబాద్, మార్చి 19 (ప్రజా జ్యోతి) :
గత రెండు దశాబ్దాలుగా అనాథల సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న అనాథల ఆశాజ్యోతి బొక్క వెంకటయ్య సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మంగళవారం విద్యానగర్లోని బీసీ భవన్లో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో మనిషికి మనిషి భారమయ్యె రోజుల్లో వెంకటయ్య అన్ని తానై అనాథలందరి కోసం పాటు పడటం హర్షణీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనాథలకు కావలసిన అన్ని ధ్రువపత్రాలు. అనాథల ఆస్తులకు పూర్తి రక్షణ కల్పించే విధంగా వెంకటయ్య కృషి అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని అనాథల ఆశ్రమాలలో, ఎన్జీవోలలో, గ్రామీణ ప్రాంతాలలో మొత్తం అన్ని జిల్లాలలో ఉంటున్న అనాథల హక్కులకు, ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్న వెంకటయ్య అభినందనీయుడని అన్నారు.
అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ అనాథలు ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో, అనాథల హక్కుల కోసం పోరాడి 124 జీ.వోను కల్పించి రాష్ట్రంలో మొత్తంగా ఉన్న అనాదలకు సులువుగా మీ సేవ ద్వారా సర్టిఫికెట్లు తీసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అనాదలు, గురుకుల పాఠశాలలో, కళాశాలలలో, బిసి స్టడీ సర్కిల్స్ లో 5 శాతం రిజర్వేషన్ తో పాటు ప్రత్యేకంగా అడ్మిషన్లు తీసుకునే విధంగా ఏర్పాటు చేశానన్నారు. వివాహం చేసుకోవడానికి ఇబ్బందులు పడకుండా 254 జీవోను తీసుకువచ్చి కల్యాణ లక్ష్మి పథకాన్ని అనాదలకు ఇచ్చే విధంగా ఏర్పాటుకు కృషి చేశానన్నారు. చిన్నతనంలోనే తన తల్లిదండ్రులు



చనిపోవడంతో ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడ్డానని అన్నారు. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు లేక, నా అనేవారు లేక తీవ్రమైన దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నానని వాపోయారు. తనలాగే మరే అనాథలు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో అనాథలకు అండగా నిలిచి చరిత్రలో లేనివిధంగా జీవోలను తీ తీయించడం లక్ష్యంగా పోరాటాలు చేశానన్నారు. ఎంతో కష్టపడి ఎంఏ బిఈడి ఉన్నత విద్యను అభ్యసించి ఎలాంటి ఉద్యోగాలకు ఆశపడకుండా, ఉన్న ఆస్తులను ధారపోస్తూ, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనాథల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. అనాథ హక్కులను సాధించుకునేందుకు ఎన్నో ఉద్యమాలు చేసి జైలు పాలు అయ్యానని వెంకటయ్య తెలిపారు. జీవో 47 ప్రకారం 2010లో అన్ని రెసిడెన్సియల్ లలో కెజి టూ పీజీ, పీహెచ్డీ వరకు 3 శాతం, అలాగే పీహెచ్డీ స్థాయిలో కూడా 3 శాతం రిజర్వేషన్స్ లు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయించానని అన్నారు. పండగ సెలవుల్లో హాస్టళ్లలో ఉండేలా ప్రత్యేక వంటకాలు చేసేవిధంగా ఆదేశాలు ఇప్పించానని అన్నారు. అనాథలకు మీ సేవా ద్వారా ఐడెంటిటీ కార్డులు, ప్రతీ సం. పండుగలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో, గ్రామాల్లో ఉంటున్న అనాథలకు రెండు జతలు ఇచేలా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నుంచి ఆదేశాలు ఇప్పించానని అన్నారు. తల్లి తండ్రి చనిపోతే ఏజ్ లిమిట్ లేకుండా వెంటనే ఆస్థి మారేలా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నుంచి రెవిన్యూ శాఖకు ఆదేశాలు ఇప్పించానని అన్నారు. అన్ని కళాశాలల్లో జీవో. 47 ప్రకారం 3 శాతం సిట్లని అడ్మిషన్స్ తీసుకొంటున్నారు. 5 శాతం రిజర్వేషన్ కోసం ప్రభుత్వం హామీ ఇచ్చారని ఇది త్వరలో అమలు కాబోతుందని అన్నారు. గతంలో 10 సం. లోపు ఉన్నవాళ్ళని మాత్రమే ఆనాథలుగా గుత్తించే వారని కానీ కొందరు ఆనాథలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దానిని దృష్టిలో పెట్టుకొని తేదీ 08.08.2023 న రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి 13 పది సం. పెంచుతూ డోర్ టూ డోర్ సెర్వె చేయించి 23 సం.లోపు ఉన్న అనాథలందరిని ఆనాథలుగా గుర్తించేవిధంగా ఆదేశాలు ఇప్పించామన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, స్త్రీ శిసు సంక్షేమ శాఖల నుండి అన్ని శాఖలకు సెక్రటేరియట్, డీజీపీ, అన్ని జిల్లలో కలెక్టర్స్ ఎస్పీలకు అనాథలకు వారి ఆస్తులకు వారి ప్రాణాలకు ప్రత్యేక రక్షణ కల్పిచి న్యాయం చేయించే విధంగా ఆదేశాలు ఇప్పించానని తెలిపారు.

## క్షేత్రస్థాయిలో ఎంపిడిఓలు, ఎంపివోలు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

### ప్రతి బుధవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మార్చి 19,(ప్రజాజ్యోతి):
ఎంపిడిఓలు, ఎంపివోలు క్షేత్రస్థాయిలో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని,ప్రతి బుధవారం గ్రామ పంచాయతీ సెక్రటరీ



తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి మంగళవారం ఎంపిడివోలు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈజీఎస్ లేబర్ వర్క్ పై రూ. 200 సగటు రేటును నిర్ణయించాలని అధికారులను ఆదేశించారు. పది రోజుల్లో ఈజీఎస్ పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి ఎంపిడిఓలు, ఎంపివోలు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. జిల్లాను పరిశుభ్రతలో ముందంజలో నిలపాలని పేర్కొన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు ఎంపీఓలు పర్యవేక్షించాలని, పూడికలు తీయించి, బావులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే రోడ్లపై చెత్తను తొలగించాలని చెప్పారు. ఎండాకాలం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందించాలని, తాగునీరుకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేపట్టాలని, ప్రతి వీటిపై ధృవీకరణ రిపోర్టును ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో ఐహెచ్ హెచ్ కింద పెండింగ్ లో ఉన్న 1127 టాయిలెట్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు ఈ నిర్మాణ పనులను ఎస్బిఎం కోఆర్డినేటర్ లు పర్యవేక్షించి, వీటి నిర్మాణాలపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.
నర్సరీల్లోని మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని, ఫెన్సింగ్ పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠథామాల్లో పిచ్చి మొక్కలను తీయించాలన్నారు. పచ్చదనానికి మొక్కలను నాటి, నీరు అందించి వాటిని పర్యవేక్షించాలని వివరించారు. ఈ నెల 26 లోపు ఎంపిడిఓలు రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.
జిల్లాలో 96 శాతం ఇళ్లు, నల్లా పన్నులు వసూలైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24 వరకు 100 శాతం వసూళ్లు పూర్తవ్వాలని అధికారులను ఆదేశించారు. షాపులు, హొటళ్ళు, రెస్టారెంట్ ల యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు చేపట్టి షాపులను మూసివేయాలని పేర్కొన్నారు. సంబంధిత ట్యాక్స్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేయాలని సూచించారు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు అమ్మలు ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరకు రూ. 25,000 వరకు టెండర్లు లేకుండా సంఘాలతో అందిస్తామని, రూ. 25,000 నుంచి లక్ష వరకు ఎంపిడిఓలు ఆమోదించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం పోషణ్ పఖ్వాడా కార్యక్రమం ఈ నెల 9 నుంచి 23 వరకు జరుగుతాయని అన్నారు. అదే విధంగా పోషణ్ పఖ్వాడా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిపివో రంగాచారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీడబ్ల్యూఓ జయంతి, డీఆర్డీవో మొగులప్ప, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంటు బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా మంకిడి స్వామి ఎన్నిక

రాయపోల్ మార్చి 19 (ప్రజా జ్యోతి):
మెదక్ పార్లమెంట్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం బేగంపేట గ్రామానికి చెందిన దుబ్బాక నియోజకవర్గం సీనియర్ నాయకులు మంకిడి స్వామి ని మెదక్ పార్లమెంట్ దళిత మోర్చా ఇన్చార్జ్ గా నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ . మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు లు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మెదక్ పార్లమెంటు ఎస్సీ మోర్చా బిజెపి బాధితులను అప్పగించడం పట్ల. రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. ఎస్సీ మూర్ఛ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్. పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు. జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసి బిజెపి గెలుపు లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మోడీ ప్రభంజనం వీస్తుందని. ఇందులో భాగంగా తెలంగాణలో బిజెపి సైతం పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతుందని చేశారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు కూడా ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రఘునందన్ రావుకు ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రజలతో సంబంధాలు ఉన్నాయని. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు బిజెపి పార్టీ కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడం బిజెపి ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభుత్వం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## పడకేసిన పారిశుధ్యం

గార్ల,మార్చి19(ప్రజా జ్యోతి)
గార్ల మేజర్ గ్రామ పంచాయితీ లో పలు వార్డుల్లో స్వచ్ఛత కరువైంది. గార్ల నెహ్రూ సెంటర్,డోర్నకల్ ఆటో అడ్డా, నిర్మల స్కూల్ ఏరియా ,పెద్ద బజార్,రోడ్డుల్లో చెత్తను రోడ్డు పైన కాలువ లో వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. డ్రైనేజీల్లోను చెత్త పేరుకు పోయి మురుగు నీరు డ్రైనేజీల్లో సక్రమంగా పారకుండా రోడ్డుపై ప్రవహిస్తోంది. కొన్ని ఏరియా లో మురుగు నీరు రోడ్డు పై నుండి ప్రవహిస్తుంది.దీంతో దోమలు పెరిగి రోగాలు ప్రబలుతాయని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గార్ల



లో ఉన్న అన్ని వార్డుల్లో స్వచ్ఛత పూర్తిగా కరువైంది. రోజురోజుకు దోమల బెడద అధికం అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టడంలో గ్రామ పంచాయితీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వార్డుల్లో చెత్తను తీయకపోతే, డ్రైనేజీలను శుభ్రం చేయకుంటే తీవ్ర స్థాయి లో ఆందోళన చేపడతాం అని స్థానికులు పేర్కొన్నారు.

## ఆదాయం ఒక్కటే చాలు, భక్తుల సౌకర్యాలతో మాకెందుకు?

### దేవాదాయ శాఖ,రెవెన్యూ శాఖలు ఉండి,అభివృద్ధికి శూన్యం

### నిరుపయోగంగా ఉన్న స్నానపు గదులు,మూత్ర శాలలు

అలంపూర్ డివిజన్
( ప్రజాజ్యోతి) మార్చి 19:
జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం శ్రీ శ్రీ ఆంజనేయస్వామి బీచుపల్లి పవిత్ర పుణ్యక్షేత్రం.జాతీయ రహదారి పక్కన కృష్ణానది ఒడ్డున ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం



బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయం,శ్రీ కోదండ రామాలయం ఆలయాలు ఉండి ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం.జీవనదిగా పిలవబడే కృష్ణా నది ప్రస్తుతం సజీవంగా కనిపిస్తున్నది. కళ్ళు తుడుచుకోవడానికి కూడా భక్తులకు చుక్కనీరు లేకుండా ఇంకిపోవడం చాలా దురదృష్టకరం.భక్తులు వివిధ జిల్లాలు,రాష్ట్రాల నుండి నిత్యం రద్దీతో కూడుకున్న పుణ్యక్షేత్రం.కాశీ నుండి కన్యాకుమారి వెళ్లే ప్రతి భక్తుడు ఇక్కడికి వచ్చి కృష్ణానదిలో స్నానమాచరించి, తలపై నీళ్లు చల్లుకొని గంగా పూజ చేసిన తర్వాత శ్రీ శ్రీ బీచుపల్లి ఆంజనేయస్వామి ని దర్శించుకుని వెళ్తూ ఉంటారు. అదే కాకుండా పెళ్లిళ్ల సీజన్ వచ్చిందంటే చాలు ఇక్కడ కొన్ని వేల వివాహాలు జరుగుతాయి.ప్రతి ఒక్కరికి ఇక్కడ స్వామిని ఇంటి దైవంగా కొలుచుకుంటారు, అదే కాకుండా ఉత్తరం నుండి దక్షిణంగా ప్రవహిస్తున్న ఈ కృష్ణా నది కావడం వలన ఇక్కడ స్నానమాచరిస్తే అనేక పుణ్య కార్యక్రమాలు చేసినట్లు అని భావిస్తారు.ఇంకా ఇక్కడికి ప్రముఖుల నుండి పేదవారి వరకు చనిపోయిన వారి చితభస్మం ఇక్కడ నీటిలో కలపడం ఆనవాయితీ.ఇక్కడ స్థానికులు ఎన్నో ఏళ్ల నుండి మొదటిసారిగా ఇంతటి ఘోరమైన పరిస్థితిని చూస్తున్నాము.ఇప్పటివరకు ఈ విధంగా ఎన్నడు కాలేదు. మే నెలలో జరిగే ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు చాలా ఇబ్బంది కలుగుతుంది.కనీసం ఇక్కడికి వచ్చే భక్తులకు దేవాదాయ శాఖ కానీ,రెవిన్యూ



శాఖ , ఉన్నతాధికారులు కానీ, శ్రీ శ్రీ కోదండ రామాలయం ట్రస్టు వారు కానీ,ఎవరు కూడా కనీస సౌకర్యాలు,స్నానం చేయడానికి కానీ ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడం చాలా బాధాకరం.కనీసం ఇక్కడికి వచ్చి అడిగే నాథుడే లేడు. దాదాపు 40 సంవత్సరాల క్రితం కట్టించిన చిన్న వాటర్ ట్యాంక్ తో అసౌకర్యంగా ఉన్న భక్తులు దాన్ని వాడుతున్నారు. దానిని పునర్నిర్మాణం కూడా చేయలేదు.అనేక సమస్యలు ఇక్కడ తాండవిస్తున్న కూడా ఏ ఒక్క అధికారి కూడా ఇక్కడ స్పందించరు ఎందుకో మరి అని భక్తులు వాపోతున్నారు అంతటి పవిత్రమైన ఈ కృష్ణా నది పైన జూరాల ప్రాజెక్టు నిర్మించడం వలన ఇక్కడ చుక్క నీరు కూడా రాకుండా అడ్డుకట్టు పడ్డది. అప్పుడప్పుడు ఎలక్ట్రికల్ పవర్ వాటర్ కూడా వచ్చేవి, అవి కూడా వదలడం లేదు. అదే కాకుండా ఇక్కడ స్థానికంగా మత్స్యకారులు దాదాపు 200 కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉంటాయి. అలాగే నది తీరం వెంబడి దాదాపు అల్లంపూర్ నియోజకవర్గంలో ఒక వెయ్యి కుటుంబాలు ఈ నదిపైనే వారి వృత్తులతో ఆధారపడి ఉన్నారు.అలాంటి వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోయింది.ఇంతటి దుస్థితి మేము ఎప్పుడు అనుభవించలేదు అని వాపోతున్నారు.కావున అధికారులు పై విషయాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఇక్కడ వాటర్ స్టోరేజ్ కావడానికి కనీసం చర్యలు తీసుకోవాలి.భక్తులకు వెంటనే స్నానాలు చేయడానికి నీటి సదుపాయం కల్పించాలని, జిల్లా కలెక్టర్ వీటి పైన దృష్టి ఉంచి,తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967